SHARP NEWS
తెలుగు జాతీయ
దినపత్రికలో ప్రకటనల
కోసం సంప్రదించండి
V.V. Sarma, Editor
- Mob No:
8466099201

శనివారం, ఏప్రిల్ 19, 2025 వెల: 5 రూ/.
సంపుటి: 12 సంచిక: 131, పేజీలు - 08

# షార్ప్ న్యూస్
జాతీయ తెలుగు దినపత్రిక
ఎడిటర్ : వూటుకూరు వేంకటేశ్వర శర్మ

విలేకరులు కావలెను
(Part Time/Full Time)
రెండు తెలుగు రాష్ట్రాల్లోని జిల్లాలు, అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాలకు విలేకరులు కావలెను
అర్హతలు : తెలుగులో రాయడం రావాలి. సమాజం మీద అవగాహన ఉండాలి.
Send your Resumes to : Whats app No: 8985483063 (Don't call)
mail id :sharpnews2012@gmail.com

CIRCULATED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISAKHAPATNAM, NELLORE

## టోక్యో నుంచి చాలా నేర్చుకున్నా

**- జపాన్ రోడ్‌షోలో రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్**
తెలంగాణ రాజధాని హైదరాబాద్ అభివృద్ధికి జపాన్ రాజధాని టోక్యో నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జపాన్ పర్యటనలో ఉన్న ఆయన



2లో..

## గిరిజనులకు కొత్త చెప్పులు పంపిన పవన్ కల్యాణ్

2లో..



# హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్

## - సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ లో భారీ ఒప్పందం

**జపాన్ :** దేశంలోనే అతి పెద్ద ఏఐ డేటా సెంటర్ హైదరాబాద్ లో ఏర్పాటు కానుంది. జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బృందంతో జరిగిన చర్చల్లో ఎంఓయూ కుదిరినట్లు అధికారులు తెలిపారు. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ డేటా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫస్ట్ క్లౌడ్ ప్లాట్ ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్ కలసి హైదరాబాద్‌లో ఈ ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయబోతున్నాయి. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి దాదాపు రూ. 10,500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్ ఏర్పాటుకు త్రైపాక్షిక ఒప్పందం (ఎమ్ఓయూ) కుదిరింది. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందంపై కుదిరింది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్‌టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్ నుంచి బోర్డు సభ్యుడు కెన్ కట్సుయామా, డైరెక్టర్ తడావోకి నిషిమురా, ఎన్టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ బజ్‌పాయ్, నెయిసా సీఈవో, ఎన్టీటీ గ్లోబల్ డేటా ఛైర్మన్ షరద్ సంఘీ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. హైదరాబాద్‌లో నిర్మించే 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్. 25 వేల జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన

2లో..



## వైసీపీ నేతల భూ దందాలపై పవన్ కళ్యాణ్ సీరియస్

- కష్టపడి సంపాదించిన భూములు కబ్జా చేస్తారా ?
- భూ కబ్జాకోరులపై చట్టపరమైన చర్యలు
- వైసీపీ హయాంలో మొదలై ఇంకా కొనసాగింపు
- జిల్లాల్లో పర్యటిస్తా - అర్జీలు తీసుకుంటా

**అమరావతి, షార్ప్ న్యూస్:** రాష్ట్రంలో భూ అక్రమాలకు తాట తీస్తానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. "కష్టపడి సంపాదించిన భూములు లేదంటే వారసత్వంగా వచ్చిన ఆస్తులు... వాటిని కాపాడుకోవడానికి సామాన్యులు పడుతున్న ఇబ్బందులు నా దృష్టికి వచ్చాయి. ప్రజల ఆస్తులకు భరోసా కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు


2లో..



## హైదరాబాద్‌లో దంచికొట్టిన వర్షం

హైదరాబాద్, షార్ప్ న్యూస్ : ఎండలతో అల్లాడుతున్న హైదరాబాద్ వాసులకు శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో రిలీఫ్ దక్కింది. అయితే పాతబస్తీలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సాయంత్రం 6 గంటల నుంచి మొదలైన వర్షం దాదాపు గంట పాటు పడుతూనే ఉంది. పాతబస్తీ లో చార్మినార్, మాదీన, మొఘల్ పుర, బహదూర్ పుర, అలియాబాద్, లాల్ దర్వాజా, ఉప్పుగూడ, గౌలిపూర, ఛత్రినాక, చాంద్రాయణ గుట్ట ప్రాంతాల్లో ఈదురు గాలులుతో భారీ వర్షం పడింది. దీంతో జనం తీవ్రఇబ్బందులు పడ్డారు. సాయంత్రం వేళ, జనం ఇళ్లకు వెళ్ళే సమయంలో భారీ వర్షం పడటంతో రోడ్ల మీద వాహనాలు ఎక్కడికి అక్కడే ఆగిపోయాయి. పాతబస్తీలో లోతట్టు ప్రాంతాలలోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది.

2లో..



## నంబర్ 2 లేదు.. పాడు లేదు

**- 2 నుంచి 2 వేలకు పడిపోయా!**
**- జగన్ పై సాయిరెడ్డి మరో సంచలనం**



**విజయవాడ, షార్ప్ న్యూస్ :** వైసీపీలో నేను నంబర్ 2 అనుకుంటారు... దయచేసి పార్టీలో నంబర్ 2 వ్యక్తి వైఎస్ జగన్‌ను మోసం చేసి వెళ్లిపోయారని రాయొద్దు...అని విజ్ఞప్తి చేశారు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి. లిక్కర్ స్కాం కేసులో విజయవాడలో సిట్ విచారణ తర్వాత మీడియాతో మాట్లాడారు. ప్రాంతీయ పార్టీలో నంబర్ 2 ఎవరూ ఉండరు. ఒక్కటి నుంచి 100 తరువాత మాత్రమే 101 ఉంటుందని అన్నారు విజయ్ సాయి రెడ్డి. పార్టీ కోసం జగన్, నేను, ప్రశాంత్ కిషోర్ కలిసి చేశాం. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక 6 నెలల్లోనే నంబర్ 2 అనేది లేదని అర్థమైంది. ఆ ఆరు నెలల్లో నా స్థానం నంబర్ 2 నుంచి 2 వేలకు పడిపోయిందని విజయ్ సాయి రెడ్డి అన్నారు. నేను ఎప్పటికైనా వెన్నుపోటు పొడుస్తాను అనుకొని... జగన్ కోటరీ నన్ను 2 నుంచి 2 వేల స్థానానికి పంపించింది. ఈ కోటరీ వేధింపులు తట్టుకోలేక.. నా నాయకుడి మనసులో నేను లేను అని తెలుసుకొని బయటకు వచ్చేశాను అని విజయ్ సాయి రెడ్డి చెప్పారు. వైసీపీకి చెందిన మీడియాలో

2లో..

## కిషన్ రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారు ? : పీసీసీ చీఫ్ ఫైర్




హైదరాబాద్, షార్ప్ న్యూస్: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. "25 ఏళ్ల రాజకీయ జీవితంలో అంబర్‌పేట నియోజకవర్గానికి మీరు ఏం చేసారు? మగాడైతే రాష్ట్రానికి చేసిన పనులు చెప్పండి?" అని ప్రశ్నించారు. బీజేపీ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని కలలు కంటోంది, అవి పగటి కలలే అని మహేష్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి నిధుల విషయంలో ఒక్కసారి అయినా ప్రధాని నరేంద్ర మోడీని కలిసి మాట్లాడారా? అని ప్రశ్నించారు. "ఎన్నికల సమయంలో బీజేపీ-బీఆర్ఎస్ ప్రేమ చిగురిస్తుంది. తర్వాత బద్ధ శత్రువుల్లా మారడం డ్రామా కాక మరేంటి? అంటూ గౌడ్ విమర్శించారు. కిషన్ రెడ్డి మతపరమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. "పొద్దున్న లేస్తే అక్బరుద్దీన్ ఓవైసీ జపం

2లో..

## రైల్లో అత్యాచారం జరగలేదు...

**- రీల్స్ కోసం యువతి అబద్ధాలు**




**హైదరాబాద్, షార్ప్ న్యూస్ :** హైదరాబాద్ ఎంఎంటీఎస్ రైల్లో ఓ యువతిపై అత్యాచారం యత్నం జరిగింటూ చేసిన హంగామా ఫేక్ అని తేలింది. రీల్స్ మోజులో కట్టుకథ అల్లి పోలీసులను ముప్పతిప్పలు పెట్టిందా యువతి. కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ తో పోలీసులనే బురిడీ కొట్టించింది. అన్నిటికంటే ముఖ్యంగా బయటి ప్రపంచానికి చెబితే పరువు పోతుందేమో అన్న డైలాగ్ తో ఈ స్టోరీని డైవర్ట్ చేసింది ఆ అమ్మాయి.ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్న యువతి, ఆ రోజు ఎంఎంటీఎస్ రైల్లో సికింద్రాబాద్ నుంచి మేడ్చల్‌కు

2లో..

## రజతోత్సవ సభపై కేసీఆర్ రివ్యూ

**ఎర్రవెల్లి, షార్ప్ న్యూస్:** ఈ నెల 27 న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభపై మాజీ సీఎం, గులాబీ బాస్ సమావేశం నిర్వహించారు. ఎర్రవెల్లి నివాసంలో బీఆర్ఎస్ నేతలతో శుక్రవారం ఈ సమీక్షా సమావేశం జరిగింది. సభలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు,

2లో..



## తెలంగాణలో అల్లర్లకు కుట్ర...

**- రేవంత్ సర్కార్ దే బాధ్యత: బండి సంజయ్**

**హైదరాబాద్, షార్ప్ న్యూస్ :** వక్ఫ్ భూములు, నేషనల్ హెరాల్డ్ ఆస్తులపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మజ్లిస్ పార్టీ హైదరాబాద్ లో నిర్వహించే బహిరంగ సభకు రేవంత్ రెడ్డి సర్కార్ ఆర్థిక సహకారం అందిస్తోందని ఆరోపించారు. సభలు, సమావేశాలు, ఆందోళనల పేరుతో అల్లర్లకు కుట్ర చేస్తున్నాయని చెప్పారు. ఇదే జరిగితే హైదరాబాద్ లో బెంగాల్ తరహా పరిస్థితులు తలెత్తుతాయని బండి సంజయ్ ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కట్టడి చేయాలనీ, లేకపోతే జరిగే పరిణామాలకు రేవంత్ రెడ్డి సర్కారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బీజేపీకి ఏం సంబంధమని

2లో..



## హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్

ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుందని అధికారులు తెలిపారు. తెలంగాణను ఏఐ కేపిటల్ గా మార్చాలనేది సర్కారు లక్ష్యం. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై సీఎం రేవంత్ రెడ్డి సంతోషం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం దేశంలోనే నెంబర్ 1 గా నిలుస్తుందన్నారు.

### తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి : రేవంత్

జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టోక్యోలో నిర్వహించిన ఇండియా-జపాన్ భాగస్వామ్య రోడ్‌షోలో పాల్గొన్నారు. జపాన్‌లోని దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో రాష్ట్ర బృందం సమావేశమైంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని జపాన్ పారిశ్రామికవేత్తలను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. లైఫ్ సైన్సెస్, జీసీసీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో రాష్ట్రంలో అవకాశాలు ఉన్నాయన్నారు. ఈవీ, టెక్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాలని కూడా కోరారు. ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవనంనకు సంబంధించి వీడియోలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. మరోవైపు రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ అగ్రిమెంట్ జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నడుపుతోంది.

## టోక్యో నుంచి చాలా నేర్చుకున్నా

టోక్యోలో నిర్వహించిన భారత్-జపాన్ భాగస్వామ్య రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత్, జపాన్ దేశాలు కలిసి ప్రపంచానికి ఒక అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. జపాన్ పర్యటనలో రేవంత్ రెడ్డి బృందం పలు దిగ్గజ కంపెనీలతో సమావేశమైంది. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని జపాన్ పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. లైఫ్ సైన్సెస్, జీసీసీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు తెలిపారు. ఈవీ, టెక్స్‌టైల్స్, ఏఐ, డేటా సెంటర్లు, లాజిస్టిక్స్‌లో పెట్టుబడులను ఆహ్వానించారు.

## గిరిజనులకు కొత్త చెప్పులు పంపిన పవన్ కల్యాణ్

అమరావతి, షార్ప్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో ఓ గిరిజన గ్రామానికి చెందిన వారు ఊరు ఊరంతా కొత్త చెప్పులు వేసుకొని మురిసిపోతున్నారు. వాళ్ళు అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం పెదపాడుకు చెందినవారు. ఈ నెల 7న ఆదివాసీ గ్రామం పెదపాడులో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటించారు. అప్పుడు పాంగి మిత్తు అనే వృద్ధురాలు చెప్పులు లేకుండా నడిచి వచ్చి పవన్‌కల్యాణ్‌కు స్వాగతం పలికారు. ఆమె కాళ్ళకు చెప్పులు లేకపోవడాన్ని చూసిన పవన్ చలించిపోయారు. ఆ గ్రామంలో మొత్తం ఎంత మంది ఉంటారో ఉపాధి హామీ సిబ్బందితో చెప్పి..లెక్కలు తీయించారు. వాళ్ళకి ఏ సైజు చెప్పులు అవసరమో సర్వే చేయించారు పవన్ కల్యాణ్. ఆయన ఆఫీసు సిబ్బందితో గ్రామంలోని మొత్తం 345మందికి చెప్పులు పంపారు. ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బందితో కలసి గ్రామ సర్పంచి వెంకటరావు ఇల్లిల్లూ తిరుగుతూ వాటిని గ్రామస్థులకు అందించారు. ఎప్పుడూ చెప్పులు వేసుకొని ఆ గ్రామస్థులు ఇప్పుడు సంతోషంతో మురిసిపోతున్నారు. పవన్‌కల్యాణ్‌కు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.

## వైసీపీ నేతల భూ దందాలపై పవన్ కళ్యాణ్ సీరియస్

తీసుకుంటుందని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం టెలీకాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి ఇటీవల విశాఖపట్నం, కాకినాడ, కడప, తిరుపతి ప్రాంతాల నుంచి భూ ఆక్రమణలు, తప్పుడు రికార్డులు, బెదిరింపులు లాంటి అంశాలపై అనేక ఫిర్యాదులు వచ్చాయని అధికారులు తెలిపారు. "గత ప్రభుత్వం హయాంలో కొందరు నాయకులు ప్రజల ఆస్తులను లూటీ చేశారు. చట్టాలను దుర్వినియోగం చేసి భూ దందాలకు పాల్పడ్డారు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఆక్రమణలు కొనసాగుతున్నాయి. అలాంటి వారిని క్షమించేది లేదు," అని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు.

### జిల్లాల్లో పర్యటిస్తా - అర్జీలు తీసుకుంటా: పవన్

భూదందాలకు పాల్పడుతున్న అక్రమార్కుల పని పట్టేందుకు తాను జిల్లాల పర్యటనకు వెళున్నట్టు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. జిల్లాల కేంద్రాలకు స్వయంగా వెళ్లి కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ల సమక్షంలో ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులు తీసుకొని సమస్యలపై సమీక్షిస్తానని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మొదట కాకినాడ, విశాఖపట్నం జిల్లాల పర్యటనలు చేపడతానని అన్నారు. "ప్రజల ఆస్తుల రక్షణ మా బాధ్యత. ఎవరైనా తప్పు చేస్తే చర్యలు తప్పవు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా, నిష్పాక్షికంగా పాలన సాగిస్తుంది. భూ దందాలపై వెంటనే చర్యలు తీసుకునేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తాం," అని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఫిర్యాదులను తాము ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. భూ అక్రమాలు, కబ్జాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పవన్ హామీ ఇచ్చారు.

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వర్షం

ఛత్రినాక, ఉప్పుగూడ, శివాజీనగర్ సాయిబాబా నగర్, అంబికానగర్, హనుమాన్ నగర్, లాల్ దర్వాజా, చార్మినార్ బస్టాండ్ ప్రాంతాలలో రోడ్ల పై మోకాళ్ళ లోతు నీళ్ళు ప్రవహించాయి. దాంతో వాహనాలు ముందుకు కదల్లేని పరిస్థితి ఏర్పడింది. ఉప్పుగూడ లో భారీ చెట్టు విరిగి పడటంతో ట్రాఫిక్ ఆగిపోయింది. పెద్ద ఎత్తున ఈదురు గాలులు వీయడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

## రైల్లో అత్యాచారం జరగలేదు...

బయలుదేరింది. ఉమెన్ బోగీలో ఎక్కింది. అయితే, మిగతా మహిళలు స్టేషన్లలో దిగి పోయాక ఆమె ఒంటరిగా మిగిలింది. ఇక్కడే కథ అల్లింది. తాను బోగీలో ఒంటరిగా ఉన్నప్పుడు, ఓ యువకుడు అందులోకి ఎక్కాడనీ, తనపై అత్యాచార యత్నం చేయబోయాడని చెప్పింది. అందుకే భయంతో ఎంఎంటీఎస్ రైల్లో నుంచి దూకేసినట్టు చెప్పింది. కానీ ఇది సినిమా కాదు కదా, సీసీ కెమెరాలున్నాయి, పోలీసులు ఉన్నారు. పూర్తిగా ఎంక్వైరీ చేసి నిజాలు రాబట్టారు. ఆ యువతిని పోలీసులు అనేక రకాలుగా ప్రశ్నించినప్పుడు ఆమె మాటల్లో ఎక్కడా పొంతన లేదని గ్రహించారు. "ఇలా జరిగింది, అలా జరిగింది" అంటూ ఎప్పటికప్పుడు మాట మారుస్తుండటంతో అనుమానం వచ్చింది. గట్టిగా ప్రశ్నించడంతో అసలు విషయం బయటపెడ్డింది. రీల్స్ తీసుకుంటున్నా.. ట్రైన్ కదులుతోంది.. కాలు జారి కింద పడిపోయా... అంతే! అని చెప్పింది. అయితే అలా నిజం చెబితే తన పరువు పోతుందని, పోలీసులు కేసు పెడతారని అత్యాచారం కథ అల్లినట్టు చెప్పింది. ఆమె పరువు పోవడం సంగతి ఏమో గానీ, పోలీసులకు మాత్రం టైమ్ వేస్ట్ అయింది. నిజమైన బాధితుల నమ్మకాన్ని కూడా దెబ్బతీసింది. ఇకపై ఎవరికైనా రైలు ప్రయాణంలో ఘోరం జరిగింది అని ఫిర్యాదు వవస్తే, పోలీసులు ముందు రీల్స్ చెక్ చేస్తారేమో. నిజమైన బాధితులకి న్యాయం చేయాలంటే, ఇలాంటి ఫేక్ స్టంట్లు ఇక మానాలంటున్నారు జనం.

## కిషన్ రెడ్డి రాష్టానికి ఏం చేశారు ?

## - పీసీసీ చీఫ్ ఫైర్

చేస్తున్నారు. మీరు గత జన్మలో అన్నదమ్ముల్లాగా అనిపిస్తుంది" అంటూ కౌంటర్ ఇచ్చారు. అభివృద్ధిపై కాకుండా మతం, కులాలపై బీజేపీ దృష్టి పెట్టడం దేశానికి ప్రమాదకరమని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. "కేంద్ర మంత్రిగా 15 నెలలుగా పనిచేస్తున్న కిషన్ రెడ్డి రాష్ట్రానికి తెచ్చిన నిధులేంటో చెప్పలేరు. ఎందుకు సిగ్గు అనిపించదు?" అని గౌడ్ ప్రశ్నించారు. మెట్రో రైలు విస్తరణ, కేంద్ర ప్రాజెక్టులు, పరిశ్రమల అభివృద్ధి వంటి అంశాలపై ఒక్కసారైనా మాట్లాడారా? అని నిలదీశారు. "సబర్మతి నది గురించి మాట్లాడే మీకు హైదరాబాద్ అభివృద్ధిపై మాత్రం దృష్టి ఎందుకు లేదు?" అని పీసీసీ చీఫ్ మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడే అర్హత కూడా బీజేపీ నేతలకు లేదు.

ఈటల, బండి సంజయ్ లాంటి బీసీ నాయకులు బీసీల పక్షాన మాట్లాడలేరు" అని గౌడ్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్‌తో బీజేపీకి లోకల్ బాడీ ఎన్నికల్లో రహస్య ఒప్పందాలున్నాయనే విషయాన్ని గౌడ్ మరోసారి ప్రస్తావించారు. "సంఖ్యాబలం లేని మీరు మాకు రాజకీయ పాఠాలు చెప్పవద్దు. మేము ఎవరికీ తొత్తులు కాదు. గత ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో గెలిచాం" అని పీసీసీ చీఫ్ అన్నారు. సమావేశంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీ చంద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## రజతోత్సవ సభపై కేసీఆర్ రివ్యూ

సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత సహా ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళనేతలు, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే లు పెద్ది సుదర్శన్ రెడ్డి, ఒడితెల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నంబర్ 2 లేదు.. పాడు లేదు

తనపై వస్తున్న వార్తలపై విజయసాయిరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. సాక్షి పత్రికను తానే పెట్టించానని, ఇప్పుడు ఆ పత్రికలో తనపై దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను తిరిగి రాజ్యసభకు పంపుతారని కథనాలు రాస్తున్నారు. బీజేపీ అధ్యక్షుడు, ఇతర రాష్ట్రాలకు పరిశీలకుడు అని ప్రచారం చేస్తున్నారు.. నేను రాజకీయాల్లో రీ ఎంట్రీ కావాలంటే మీ పర్మిషన్ అక్కర్లేదని మండిపడ్డారు విజయ్ సాయి రెడ్డి.

### రాజ్ కసిరెడ్డిపై కీలక వ్యాఖ్యలు

రాజ్ కసిరెడ్డి తెలివైన క్రిమినల్ అని విజయసాయిరెడ్డి ఆరోపించారు. తాను రాజ్ కసిరెడ్డికి అరబిందో నుంచి వంద కోట్ల రూపాయలు అప్పుగా ఇప్పించానన్నారు. కానీ ఆయన మూడు కంపెనీలు పెట్టి లిక్కర్ తయారు చేశారన్న సంగతి నాకు తెలియదు. రాజ్ కసిరెడ్డిని తనకు పార్టీ నేతలే పరిచయం చేశారు. ఆయన్ని ప్రోత్సహించి తప్పు చేశానన్నారు విజయ్ సాయి రెడ్డి. లిక్కర్ పాలసీకి సంబంధించి తన ఇంట్లో రెండు మీటింగ్స్ జరినట్టు విజయసాయిరెడ్డి సీఐడీ అధికారుల ముందు ఒప్పుకున్నారు. ఆ సమావేశాల్లో రాజ్ కసిరెడ్డి, మిథున్ రెడ్డి కూడా పాల్గొన్నట్టు తెలిపారు. లిక్కర్ విక్రయాల అంశంలో తాను ఎప్పుడూ జోక్యం చేసుకోలేదన్నారు విజయ్ సాయి రెడ్డి. లిక్కర్ స్కాంలో బిగ్ బాస్ ఉన్నాడో లేడో తనకు తెలియదన్నారు. విచారణలో అధికారులు లంచాల గురించి అడిగారని.. తనకు తెలియదని చెప్పానని విజయ్ సాయి రెడ్డి తెలిపారు.

## అంబెద్కర్ విగ్రహం ముందు దళితుల అందోళన

**యాప్రాల్** యాప్రాల్ అంబేద్కర్ విగ్రహం శిలాఫలకంపై పేరు చెడుపేయడంతో వివాదాస్పదంగా సంఘటన మారింది. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాలు ఆందోళనకు దిగాయి. అంబేద్కర్ విగ్రహం శిలాఫలకంపైన ఉన్న మాజీ ఎంపీ నంది ఎల్లయ్య పేరును కనపడకుండా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. నంది ఎల్లయ్య పేరును అక్సా బ్లేడ్, రాయితో కొట్టి చెరిపి వేశారని ఆరోపించారు. దళిత సంఘాలు అఖిలపక్ష నేతలంతా ఏకమై ధర్నా చేపట్టారు. దుశ్చర్యకు పాల్పడిన దుండగున్ని వెంటనే అరెస్ట్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## తెలంగాణలో అల్లర్లకు కుట్ర...

బండి సంజయ్ ప్రశ్నించారు. 'నేషనల్ హెరాల్డ్ పత్రిక ఆస్తులను కాజేసేందుకు యంగ్ ఇండియా ట్రస్ట్ పేరుతో డూప్లికేట్ గాంధీ కుటుంబం కుట్ర చేసింది. దానవీరశూర కర్ణ సినిమాను మించి పాత్రలను పోషించింది డూప్లికేట్ గాంధీ కుటుంబమే. నేషనల్ హెరాల్డ్ పత్రికకు వాళ్లే డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీకి వాళ్లే అధినేతలు, యంగ్ ఇండియా ట్రస్టుకు వాళ్లే డైరెక్టర్లు. పత్రిక ఆస్తులను వ్యక్తిగత ఆస్తులుగా మార్చుకునేందుకు చేసిన కుట్ర కోణంపై 2012లో కేసు వేశారు. దీనిపై 2013లో కోర్టు నోటీసులు జారీ చేసింది. సీబీఐ విచారణకు ఆదేశించింది. అరెస్ట్ కాకుండా బెయిల్ పై ఉన్న నిందితులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు... ఆ కేసుతో మోదీ ప్రభుత్వానికి ఏం సంబంధమని బండి సంజయ్ మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ పత్రికలో 5 వేల మంది స్వాతంత్ర్య సమరయోధులు వాటాదారులుగా ఉన్నారని, ఆ ఆస్తుల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు కూడా వాటా ఉందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలంతా ధర్నా చేయాల్సింది ఈడీ ఆఫీస్ ముందు కాదనీ, ఆ ఆస్తులను కాజేసేందుకు కుట్ర చేసిన సోనియాగాంధీ ఇంటి ముందు చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. వక్ఫ్ ఆస్తులను ఒవైసీలాంటి కుటుంబాలు ఆక్రమించుకుని లబ్ది పొందుతున్నాయి. వాటితో పేద ముస్లింలకు నయాపైసా ప్రయోజనం లేకుండా చేశారన్నారు. కాంగ్రెస్ పాలనలో చేసిన వక్ఫ్ చట్టం అత్యంత ఘోరమైనది. టిల్ ఉన్న వాళ్ల భూములను కూడా వక్ఫ్ కు ధారాదత్తమయ్యాయని బండి సంజయ్ ఆరోపించారు. ఆలయాల, గురుద్వారా, క్రైస్తవ మత్సకారుల, లింగాయత్ సాగు భూమలను కూడా వక్ఫ్ పేరుతో ఆక్రమించుకున్నారు. ఆఖరుకు పార్లమెంట్ కూడా వక్ఫ్ పరిధిలో ఉందంటూ అవాకులు పేలుతున్నారు. సీఎంకు దమ్ముంటే...తెలంగాణలోని వక్ఫ్ భూములు, ఆస్తులు, ఆదాయంపై హైడ్రాతో విచారణ చేయించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.ప్రెస్ మీట్ లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్ రెడ్డి, కార్యదర్శులు ఎస్.ప్రకాశ్ రెడ్డి, ఉమారాణి, అధికార ప్రతినిధులు విఠల్, రాణి రుద్రమదేవి, ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్ రావు, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ది

## మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

**మేడ్చల్** సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ ఈడీ విచారణ పేరుతో మోదీ సర్కార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతుందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. దానికి నిరసనగా రామంతపూర్ లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ నెహ్రూ ఫ్యామిలీపై ఈర్శ్య పెంచుకొని ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు.రాజ్యాంగ నిర్మాణంలో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకుల పాత్ర కీలకం అలాంటి చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీపై,నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తూ,తప్పుడు కేసులు పెట్టే ప్రయత్నం చేయడం మోదీ ప్రభుత్వానికి తగదు.కాబట్టి ఇలాంటి ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ

**శిరివెళ్ల** సిరివెళ్ల సర్కిల్ పరిధిలోని యాలూరు సమీపంలో గల కేసీ కెనాల్ కట్ట వద్ద గల దేవస్థానంలో శుక్రవారం జరిగిన వివాహానికి హాజరై అశోక్ కుమార్, వెంకట సుధా నూతన దంపతులను శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం వివాహానికి హాజరై ఆశీర్వదించారు. శిరివెళ్ల గ్రామానికి చెందిన సగ్గేల బాలుడు పద్మావతి దంపతుల కుమారుడు అశోక్ కుమార్ వెంకట సుధా వివాహం యాలూరు సమీపంలోని కేసీ కెనాల్ కట్ట మీద గల శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో జరిగింది. ఈ వివాహానికి హాజరై ఆశీర్వదించి నిండు నూరేళ్లు పిల్లాపాపలతో ఆదర్శ దంపతులుగా జీవనం సాగించాలని ఎంపీపీ కోరారు. ఈ వివాహ వేడుకలకు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం మాజీ జెడ్పిటిసి నాయక్ నజీర్ ఎంపీటీసీలు వార్డు సభ్యులు వైసిపి నాయకులు కార్యకర్తలు ఎంపీపీ వెంట ఉన్నారు.

### వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా

## నిరసన ర్యాలీ, రాస్తారోకో

**కౌతాళం** కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మండల కేంద్రమైన కౌతాళంలో భారీ ఎత్తున శాంతియుత నిరసన ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు . శుక్రవారం ప్రత్యేక ప్రార్థన ప్రార్థనల అనంతరం కౌతాళం మండలం అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో కౌతాళం తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని ముస్లిం సోదరులు, వామపక్ష పార్టీలైన సిపిఎం , సిపిఐ , రైతు కూలి సంఘం , ప్రజా సంఘాలైన జై భీమ్ , దళిత సమైఖ్య , ఎంఆర్పిఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే పట్టణ పురవీధుల గుండా శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు.

అనంతరం వైయస్సార్ సర్కిల్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం ఖాదర్ లింగస్వామి దర్గా ధర్మకర్త సయ్యద్ మున్నా పాషా సాహెబ్ , పీఠాధిపతి ఖాదర్ భాషా సాహెబ్ , అవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుభాన్ , కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్ , సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మల్లయ్య , సిపిఐ పార్టీ నాయకులు ఈరన్న , దళిత సమైఖ్య నాయకులు విజయకుమార్ కుమార్ , కౌతాళం మండలం జై భీమ్ అధ్యక్షులు అవతారం , ఎస్ ఎఫ్ ఐ మాజీ జిల్లా కార్యదర్శి వీరేష్ , జై భీమ్ నాయకులు జైపాల్ , అవాజ్ కమిటీ నాయకులు ఖాజా హుస్సేన్, గౌస్ మహమ్మద్ , మహమ్మద్ ఇషాఖ్, అబ్దుల్ సుఖుర్, అబ్దుల్ సమద్ తదితరు పాల్గొన్నారు. వక్ఫ్ సవరణ చట్టం వలన దేశ సమగ్రతకు ఐక్యతకు భంగం వాటికతోందని లౌకికవాదం పూర్తిగా నశిస్తుందని అందువల్ల ప్రతి ఒక్కరూ దీనిని వ్యతిరేకించాలని అవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుభాన్ పిలుపునిచ్చారు.వక్ఫ్ బోర్డు కమిటీల్లో ముస్లిం యేతరులను నియమించడానికి చట్టం సవరణ చేయడం ఏమిటని హిందూ దేవాలయాల కమిటీల్లోను రాష్ట్ర కమిటీ లోను ముస్లింలకు, క్రైస్తవులకు , దళితులకు ప్రవేశం కల్పిస్తారని ప్రశ్నించారు.

### కొమిరెడ్డి రాములు, జ్యోతక్కల

## జ్ఞాపకార్థం మెగా వైద్య శిబిరం



మెట్ పల్లి మాజీ ఎమ్మెల్య కోమిరెడ్డి రాములు, జ్యోతక్క గారల జ్ఞాపకార్థం ఆదివారం రోజున మెగా హెల్త్ క్యాంపు నిర్వహించబడును. మెట్ పల్లి పట్టణంలోని స్థానిక సాయి శ్రీనివాస హాస్పిటల్ మరియు కాంటినెంటల్ హాస్పిటల్ గచ్చిబౌలి హైదరాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించనున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సాయి శ్రీనివాస హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మెట్ పల్లిలోని కొమిరెడ్డి నివాస పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ, కొమిరెడ్డి రాములు కుటుంబంతో తమకు వ్యక్తిగతంగా, రాజకీయంగా ఉన్న సుదీర్ఘకాల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయాలలో తనను నిరంతరం వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ, తమ ఎదుగుదలకు కృషి చేసిన రాజకీయ గురువు కొమిరెడ్డి రాములని, మరోవైపు తనకు వృత్తిపరంగా వ్యక్తిగత తోడ్పాటునందించి తాను జీవితంలో స్థిర పడడానికి తోడ్పడ్డారని కొనియాడారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన రాములు ఉన్నత విద్యనభ్యసించి న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ రాజకీయాలలో ప్రవేశించారని, విద్యార్థి దశ నుండే తొలి దశ తెలంగాణ పోరాటానికి నాయకత్వం వహించి, అప్పటి ప్రభుత్వం చే అరెస్టయి జైలు జీవితం గడిపారని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పరితపించిన కొమిరెడ్డి రాములు, శాసన సభ్యునిగా కొనసాగిన కాలంలో అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఎనలేని అభివృద్ధి చేశారని అన్నారు. రాములు ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి ప్రవేశించి ఎంపీపీ గా గెలిచిన జ్యోతక్క అనంతరం 1998 లో జరిగిన ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి శాసనసభ లో అడుగుపెట్టారని అన్నారు. దంపతులిరువురు ఎమ్మెల్యేలుగా ఈ ప్రాంతంలో ఎంతో ఎత్తుకు ఎదిగి అభివృద్ధిలో తమదైన ముద్ర వేశారని వారు లేని లోటు వ్యక్తిగతంగా తమకే కాకుండా ఈ ప్రాంతానికి తీరని లోటని అన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం తాము నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలు గతంలో కొమిరెడ్డి రాములు, జ్యోతక్కల చేతులమీదుగా ప్రారంభించే వాడినని, ప్రస్తుతం వారు లేకుండా వారి స్మారకార్థం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించవలసి రావడం తమను బాధకు గురి చేస్తోందంటూ శ్రీనివాస్ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాది పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ హఫీజ్, పట్టణ వార్డ్ కౌన్సిలర్ యామ రాజయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్ తేజ, చిదుగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చర్చి పైనుంచి కిందపడి యువకుడు మృతి

అనంతపురం అనంతపురం జిల్లా తాడిపత్రిలోని నందలపాడులో చర్చి పైనుంచి కిందపడి యువకుడు మృతి చెందాడు .తీవ్రగాయాలైన విక్టర్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. విక్టర్‌కు మతిస్థిమితం లేదని స్థానికులు అంటున్నారు. పోలీసులు , కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోన ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు గవర్నర్ ఆమోదం తెలపడం హర్షనీయం

మంత్రాలయం నియోజకవర్గం, మంత్రాలయం మండలం వి. తిమ్మాపురం గ్రామంలో నేడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కొరకు 30 ఏళ్ల పోరాటాలు చేసి ఎంతోమంది అమర వీరుల త్యాగ ప్రతిఫలానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, మరియు కూటమి నాయకులు 2024 సంవత్సరం ఎన్నికల ముందు, ఆమె ఇచ్చిన ప్రకారమే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 2024 సంవత్సరం ఆగస్టు 1వ తేదీన,వీరి చొరవతో గౌరవ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ ఆయ రాష్ట్రాలు జనాభా దామాషా ప్రకారం చేసుకోవాలని తీర్పునివ్వడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు అనుసారంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వన్ మ్యాన్ కమిషన్ రాజీవ్ రంజాన్ మిశ్రా ను నియమించి 26 జిల్లాల్లో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ కులాల 360 పేజీలు నివేదికను తీసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తే,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర యూనిట్ గా 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణకు ఆరుగురు మంత్రులను కమిటీని నియమించి ఎలాంటి అభ్యంతరాలు లేకుండా క్యాబినెట్ గ్రూప్ -ం రెల్లి ఉపకులాలు (12)కు = 1%, గ్రూప్ -ః మాదిగ ఉపకులాలు (18) కు= 6.5%, గ్రూప్ -ఇ మాల ఉపకులాలు (29)కు =7.5% మిగిలిన 0.5%ను 200 రోస్టర్ పాయింట్ లను రెండు దఫాలుగా ఎంపిక చేసి మొత్తం 15% రిజర్వేషన్ కు ఆమోదం తెలిపితే, వన్ మ్యాన్ కమిషన్ జాతీయ ఎస్సీ కమిషన్ కి పంపిస్తే,జాతీయ ఎస్సీ కమిషన్ గవర్నర్ కు పంపించడం జరిగింది. వన్ మ్యాన్ కమిషన్ వారు ఎస్సీ వర్గీకరణకు చట్టం ద్వారా ఎలాంటి అభ్యంతరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకొని నిన్నటి దినమున ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్సు కు గవర్నర్ గెజిట్,జీవో నెంబర్ 19 ఆమోదం తెలిపి విడుదల చేపించడం, మాదిగలు జీవితాల్లో వెలుతురు వచ్చిందని మాట్లాడి, 17-04-2025 వ తేదీ నుండే మాదిగల ఉపకులాలకు ఉద్యోగ, విద్య,రాజకీయంగా, బ్యాక్ లాగ్ పోస్టులకు అవకాశాలు కల్పించడం నిజంగా ×ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారులకు రుణపడి ఉంటామని మాట్లాడి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని కమిషన్లు అన్ని సంఘాలు ఎస్సీ వర్గీకరణకు సహకరిస్తే,మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి మాదిగలను కొంత మందిని కట్టు బానిసలుగా చేసుకొని అసత్య ప్రచారాలు చేపిస్తూ, మాదిగలను నిత్య మోసం చేస్తూ ఎస్సీ వర్గీకరణ గూర్చి మాట్లాడకుండా మౌనం పాటించి,మాలలకు వత్తాసు పలుకుతూ మాల సంఘ నాయకుడుగానే మిగిలిపోయాడని మాట్లాడడం జరిగింది.రాబోయే రోజుల్లో 59 దళిత ఉపకులాలకు 15 % రిజర్వేషన్ ను పెంచాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ మాదిగలు మాది ఉప కులాలు జనాభా ఎక్కువగా ఉంది కాబట్టి, మాదిగ ఉపకులాలు ప్రస్తుత పరిస్థితుల్లో కూడ అంటరాని తనానికి, కుల వివక్షతకి, ఆలయ ప్రవేశాలు లేకుండా, హోటల్లో రెండు గ్లాసుల పద్ధతికి గురవుతూ,హత్యలకు, దాడులకు,ఎక్కువ గురై,రాజకీయ పదవుల్లో, ఆర్థిక పరిస్థితుల్లో ఇంకా వెనుకబాటు తనము ఎక్కువ ఉంది. వచ్చే కుల గణాంకా లెక్కల ప్రకారం మాదిగ ఉప కులాలకు సరైన పర్సెంట్ రిజర్వేషన్ ఇచ్చి, దళిత,గిరిజనులకు ప్రైవేట్ రంగాల్లో కూడా రిజర్వేషన్ కల్పించాలని జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని మాట్లాడడం జరిగింది

### 19నుంచి ఎంసెట్ పరీక్షల

## హాల్ టికెట్స్ డౌన్ లోడ్

**హైదరాబాద్** తెలంగాణలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్సెట్-2025 పరీక్ష కు హాల్ టికెట్స్ సంబంధించి తేదీలను ప్రకటించారు అధికారులు.ఈ సారి మొట్టమొదటిసారిగా హాల్ టిక్కెట్ పైన క్యూ ఆర్ కోడ్ తో పరీక్ష కేంద్రానికి సంబంధించిన వివరాలు తో పాటు నేరుగా అక్కడికి వెళ్లి వీలుగా అభివృద్ధి చేసాము అని అన్నారు. అగ్రికల్చర్ మరియు ఫార్మసీ విభాగానికి సంబంధించి ఈ నెల 19వ తేదీ నుండి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. ఏప్రిల్ 29వ తేదీ నుండి 30వ తేదీ వరకు పరీక్షను నిర్వహిస్తున్నామని అన్నారు.ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 22 వ తేదీ నుండి హాల్ టికెట్స్ అందుబాటులో ఉండనున్నాయి అని మే 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు పరీక్ష జరగనున్నాయి. రెండు విభాగాలకు సంబంధించి ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు అదేవిధంగా మధ్యాహ్నం 3 గంటల నుండి 6 గంటల వరకు రెండు సెషన్స్ లో పరీక్ష నిర్వహిస్తాము అని అన్నారు. ఒక్క నిమిషం పరీక్ష సెంటర్ కి లేట్ వచ్చిన అనుమతి ఇవ్వం అని తేల్చిన చెప్పారు. పరీక్షల కోసం తెలంగాణ వ్యాప్తంగా 16 టెస్ట్ జోన్ ఏర్పాటు చేయడం తో పాటు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రెండు లక్షల 19 వేల 420 దరఖాస్తు చేసుకున్నారు. అగ్రికల్చర్ మరియు ఫార్మసీకి సంబంధించి 86 వేల 101 మంది , రెండు విభాగానికి సంబంధించి 253 మంది విద్యార్థులు భరిస్తూ చేసుకున్నారు.

## జిల్లా జడ్జిని సన్మానించిన న్యాయవాదులు



నిజామాబాద్ జిల్లా, షార్ప్ న్యూస్: నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీతా కుంచాల పెద్దపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయాధికార సేవా సంస్థ సమావేశం హాల్లో లాయర్లు జడ్జిని ఘనంగా సన్మానించారు. గత మూడేళ్ళలో జిల్లా ప్రజలతో కలసిపోయి, న్యాయ సేవలు అందించారని జస్టిజ్ సునీత సేవలను జిల్లా న్యాయవాద పరిషత్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి, డిఫెన్స్ కౌన్సిల్స్ రాజ్ కుమార్, సుబేదార్ ఉదయ్ కృష్ణ ప్రమోద్, రవిబాబు, ఎల్ఎస్ఏ సిబ్బంది పర్యవేక్షకురాలు శైలజ తదితరులు పాల్గొన్నారు

# అధికారుల నిర్లక్ష్యంతో
# రైతన్నలకు నష్టం



**భద్రాచలం, షార్ప్ న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సోంపల్లిలో ధాన్యం కొనుగోళ్ళు నత్త నడకన సాగటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం కాటాలు పెట్టి గన్ని బ్యాగ్స్ లో నింపి రెండు రోజులైనా లారీలు రాక ఎగుమతులు జరగక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోతోంది. అధికారుల నిర్లక్ష్యం, సమన్వయ లోపంతో రైతులు నిండా మునుగుతున్నారు. గన్ని బ్యాగ్స్, వేయింగ్ మిషన్లు, మిల్లర్ల నుంచి ఆర్డర్లు రాలేదంటూ కొంతకాలం కొనుగోళ్ళు ఆపేశారు. ఇప్పుడు లారీలు రావట్లేదని, కొరత ఏర్పడిందని కారణం చెబుతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోతోందనీ, వాటిని ఎండబెట్టి ఎగుమతి చేయడంలోనూ అధికారులు విఫలమవుతున్నారు. బయట అమ్ముదామని అనుకుంటే దళారుల దందాతో రైతులు ఆగమాగమవుతున్నారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరైన వసతులు కల్పించాలనీ, కొనుగోళ్ళు స్పీడ్ గా జరిగేలా చూడాలని అన్నదాతలు వేడుకొంటున్నారు.

## కవితను నిరుద్యోగులు
## తరిమి కొడతారు: బల్మూర్ వెంకట్



**హైదరాబాద్, షార్ప్ న్యూస్ :** గ్రూప్-1 నోటిఫికేషన్‌పై ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ బాల్మూర్ వెంకట్ తీవ్రంగా స్పందించారు. కవిత వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ, "నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తే, బీఆర్ఎస్ నేతలకు కడుపుమంట వస్తోంది" అంటూ విమర్శలు గుప్పించారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే పాత, కొత్త నోటిఫికేషన్లు కలిపి 57 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. తెలంగాణ ఉద్యమం కూడా ఉద్యోగాల కోసమే జరిగింది. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక, ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ మోసం చేసిందని బాల్మూర్ వెంకట్ ఆరోపించారు. ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా నేను గతంలో ఉద్యమాలు చేసి, నోటిఫికేషన్లు వేయించాలని పోరాడా. గ్రూప్-1 లో జరిగిన అవకతవకలపై కోర్టును ఆశ్రయించాం. బీఆర్ఎస్ ప్రభుత్వం చేతగానితనం వల్లే లీకై పరీక్షలు రద్దు చేశారు. ప్రస్తుతం ఆ పార్టీ నేతలు గ్రూప్-1 పై కోర్టుల్లో కేసులు వేస్తూ, నోటిఫికేషన్లు ఆపేయాలని చూస్తున్నారని వెంకట్ ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత గత పదేళ్లు ఎక్కడ ఉన్నారో ఎవరికీ తెలియదు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్లు లీక్ అయినప్పుడు, ఇంటర్మీడియట్ పేపర్లు లీక్ అయి విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడినప్పుడు, కనీసం పరామర్శించలేదు. అప్పట్లో ఆమె లిక్కర్ బిజినెస్‌లో బిజీగా ఉన్నారని బల్మూరి వెంకట్ ఎద్దేవా చేశారు.
ఇప్పుడు పబ్లిక్ డొమెయిన్‌లో ఉన్న సమాచారం గురించి తప్పుగా చెబుతూ నిరుద్యోగులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. తమ రాజకీయ స్వార్థం కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వెంకట్ మండిపడ్డారు. కవిత చెప్పిన 'విమెన్ సెంటర్' గూర్చిన లెక్కలు అబద్ధం. కోఠి సెంటర్‌లో మాల్ ప్రాక్టీస్ జరిగిందని చెబుతున్నారు. నిజంగా జరిగితే అప్పుడు ఇతర విద్యార్థులు ఎందుకు బయటకు చెప్పలేదు? బీఆర్ఎస్ నేతలు అప్పుడేం చేశారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ప్రశ్నించారు. నిజంగా ఆధారాలు ఉంటే కవితను ముఖ్యమంత్రికి తీసుకెళ్లి మాట్లాడిస్తాం. సరిదిద్దేందుకు సిద్ధంగా ఉంటుంది. కానీ ఇలాగే మాట్లాడతే ప్రజలు, నిరుద్యోగులు రాళ్లతో తరిమికొట్టే పరిస్థితి వస్తుంది అని వెంకట్ హెచ్చరించారు.


# ఘనంగా మంత్రి పార్థసారథి పుట్టినరోజు వేడుకలు






విజయవాడ, షార్ప్ న్యూస్ : ఏపీ సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి పుట్టిన రోజు వేడుకలను అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం నాడు ఆయన 60వ జన్మదినోత్సవం సందర్భంగా గన్నవరం విమానాశ్రయం దగ్గర అభిమానులు, మిత్రులు హడావిడి చేశారు. పెద్ద కేక్ కట్ తీసుకురావడంతో మంత్రి పార్థసారథి దాన్ని కట్ చేశారు. అభిమానులు మంత్రికి బర్త్ డే విషెస్ చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

### శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల
## జూలై నెల కోటా రిలీజ్



తిరుమల, షార్ప్ న్యూస్: తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాద పద్మారాధన సేవల జూలై నెల కోటా షెడ్యూల్ రిలీజ్ అయింది. దీనికి సంబంధించి శనివారం అంటే ఈనెల 19న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల లక్కీ డిప్ రిజిస్ట్రేషన్ కోసం 19న ఉదయం 10 గంటల నుంచి 21న ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. లక్కీ డిప్ ద్వారా ఈ-టికెట్లు పొందిన భక్తులు, ఏప్రిల్ 21 నుంచి 23 మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే వారికి టికెట్లు జారీ చేస్తారు. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్ల జూలై నెల కోటాను ఈనెల 22న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.
వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన జూలై నెల కోటాను 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. జూలై నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను ఈనెల 23న ఉదయం 10 గంటలకు రిలీజ్ చేస్తుంది. శ్రీవాణి ట్రస్టు టికెట్లను జూన్ నెల ఆన్ లైన్ కోటాకు సంబంధించినవి ఈనె 23న ఉదయం 11 గంటలకు ఆన్ లైన్లో రిలీజ్ చేస్తారు. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా, జూలై నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ రిలీజ్ చేస్తుంది. జూలై నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు ఆన్ లైన్లో పెడతారు. తిరుమల, తిరుపతిలలో జూలై నెల గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా మాత్రమే శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని టీటీడీ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## టీడీపీ గ్రీవెన్స్ సెల్‌కి వినతులు

### - స్వీకరించిన హోంమంత్రి అనిత



అమరావతి, షార్ప్ న్యూస్ : టీడీపీ ప్రధాని కార్యాలయానికి వినతులతో పోటెత్తారు అర్జీదారులు. వాటిని స్వీకరించిన ఏపీ హోంమంత్రి అనిత, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ వెంటనే అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. భర్త చనిపోయాక ఆయన ఆస్తుల్లో వాటా ఇవ్వకుండా అత్తమాలు మోసం చేస్తున్నారని గుంటూరు జిల్లా చేబ్రోలుకు చెందిన ముద్రబోయిన వెంకటేశ్వరమ్మ ఫిర్యాదు చేశారు. తన భర్త చనిపోయాక అత్తమామలు, మరదలు కెనడాకు వెళ్ళారు. తిరిగి వచ్చాక ఆస్తి ఇస్తామని చెప్పి. ఒట్టి చేతులతో పుట్టింటికి పంపారు. తర్వాత ఆస్తిని ఇవ్వకుండా వారు మోసం చేశారని హోంమంత్రి వంగలపూడి అనితకు మొరపెట్టుంది వెంకటేశ్వరమ్మ. అర్జీలు స్వీకరించిన నేతలు విచారించి న్యాయం జరిగేలా చూస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. అధికార్లతో ఫోన్లలో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. చిత్తూరు జిల్లా కోనంగిపల్లి గ్రామానికి చెందిన పేసం మధు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చారు. వైసీపీకి చెందిన పి. రామిరెడ్డి పచ్చికాపల్లం గ్రామంలో ప్రభుత్వ పోరంబోకు భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా పక్కనే తన తల్లి పేరున ఉన్న పట్టా భూమిని కూడా కబ్జా చేసేందుకు యత్నిస్తున్నాడని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇలా నెల్లూరుతో పాటు ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు, విజయనగరం, శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన బాధితులు గ్రీవెన్స్ లో అర్జీలు ఇచ్చారు. తమకు న్యాయం చేయాలని అభ్యర్థించారు. హోంమంత్రి వంగలపూడి అనిత బాధితులకు భరోసా ఇవ్వడమే కాకుండా, అధికారులకు అప్పటికప్పుడు కాల్ చేసి మాట్లాడారు.

## సత్తుపల్లిలో ఇంట్లో
## అగ్నిప్రమాదం: రూ.3 లక్షల ఆస్తి నష్టం





**సత్తుపల్లి (ఖమ్మం జిల్లా), షార్ప్ న్యూస్ :** సత్తుపల్లి వేంసూరు రోడ్డులోని ఓ అపార్ట్‌మెంట్‌లో వంట చేస్తుండగా జరిగిన అగ్నిప్రమాదంతో స్థానికులు భయపడిపోయారు. శుక్రవారం ఉదయం అలవాల ప్రశాంత్ కుటుంబం ఉంటున్న ఫ్లాట్‌లో వంట చేస్తున్న సమయంలో గ్యాస్ లీక్ తో మంటలు ఎగసిపడ్డాయి. సిఎస్ఐ చర్చ్ ఎదురుగా ఉన్న అపార్ట్‌మెంట్‌లో ఉంటోంది ప్రశాంత్ కుటుంబం. కిచెన్‌లో వంట చేస్తుండగా గ్యాస్ పొయ్యి నుంచి మంటలు అంటుకున్నట్లు తెలుస్తోంది. ఇరుగు పొరుగు వారు వెంటనే ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాదంలో కిచెన్‌లో ఉన్న ఫ్రిడ్జ్, కబోర్డులు, వాటర్ ఫిల్టర్, వంట సామాగ్రి పూర్తిగా కాలి పోయాయి. దాదాపు రూ. 3 లక్షల దాకా ఆస్తి నష్టం జరిగినట్టు అధికారులు అంచనా వేశారు. అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న నాలుగు ఫ్లోర్ల వాసులు మంటల ధాటికి కాసేపు భయభ్రాంతులకు గురయ్యారు. అయితే ఫైర్ సిబ్బంది వేగంగా స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని వారు తెలిపారు. ఫైర్ సిబ్బంది టైమ్ కి రాకపోతే పెద్ద ప్రమాదం జరిగేదాని స్థానికులు చెప్పారు.

# హైదరాబాద్ అలెర్ట్ ..
### భారీ వర్షాలకు ఛాన్స్ : మంత్రి పొన్నం




హైదరాబాద్, షార్ప్ న్యూస్ : హైదరాబాద్ లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు పడుతుండటంతో, జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. సిటీలో ఒక్కసారిగా ఈదురు గాలులు భారీ వర్షం కురవడంతో ప్రజలకు ఇబ్బందుల్లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి పొన్నం ఆదేశించారు. ఒక్కసారిగా ఈదురుగాలులతో నగరంలో కొన్ని ప్రాంతాల్లో చెట్లు విరిగినట్టు అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దాంతో ఎమర్జెన్సీ టీమ్స్ డీఆర్ఎఫ్ బృందాలు విరిగిన చెట్లను తొలగించాలని ట్రాఫిక్ సమస్యలేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నగరంలో చార్మినార్ బహదూర్ పుర, నాంపల్లి, అంబర్ పేట్ , ఖైరతాబాద్ , ఎల్బీనగర్ ,కూకట్ పల్లి, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో వర్షపాత ప్రభావం ఉందని తెలిపారు. వాటర్ లాగింగ్ పాయింట్స్ ని జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు తనిఖీ చేసి వెంటనే నీటిని తొలగించాలని మంత్రి పొన్నం ఆదేశించారు. పోలీస్, జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, విద్యుత్ అధికారులు సమన్వయం చేసుకొని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో జనానికి ఇబ్బంది రాకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

# కలలో దొంగలు కనిపించారు

## - నిజంగానే ఇంటికి కన్నం వేసారు





**మేడ్చల్** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ వివిఎస్ హోమ్స్ లో విచిత్రమైన చోరీ జరిగింది. ఇంటి యజమానురాలికి ఇంట్లో దొంగలు పడ్డాటు కల తీరా చూస్తే నిజంగానే దొంగలు పడ్డారు. దొంగతనం అనేది తెలియకుండా జరిగే ఒక ప్రక్రియనే కాకపోతే చిత్రం ఏంటంటే దమ్మైగూడ మున్సిపాలిటీలో నివాసం ఉండే ఒక జంట తన భర్తకు ఢిల్లీకి ట్రాన్సఫర్ అయితే కొంతకాలంగా భార్య ఒకటే ఇంట్లో ఉంటున్నా నేపథ్యంలో తన భర్త దగ్గరికి వెళ్లాలని ఈ నెల 8 తారీఖున ఢిల్లీకి తన భర్త దగ్గరికి వెళ్ళింది అదేంటో చోద్యం కాకపోతే తను ఢిల్లీకి వెళ్లిన తర్వాత తన కలలో ఇంట్లో దొంగతనం జరిగిందని కల రావడంతో తను భయ బ్రాంతులకు లోనై కాలనీ ప్రెసిడెంట్ విలియమ్స్ ఫోన్ చేయగా తను ఇంటి దగ్గరికి వెళ్లి చూడగా దాన్ని చెప్పింది నిజమే అని నిజంగానే దొంగతనం జరిగిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి మేడం అని చెప్పడంతో ఆశ్చర్యానికి లోనయ్యారు ఇంటి యజమాని మరియు కాలనీవాసులు. ఈ విషయాన్ని కాలనీ ప్రెసిడెంట్ వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన కాలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇంటి యజమాని చెప్పిన వివరాల ప్రకారం ఇంట్లో నాలుగు తులాల బంగారం 30 తులాల వెండి 15 వేల నగదు ఉన్నట్లు ఆ వస్తువులు నగదు పోయినట్లుగా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# జలాల్ పూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి** గత ప్రభుత్వంలో ధాన్యం అమ్ముకోవాలంటే సుమారు రెండు నెలలు పట్టేది కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కేవలం పది రోజుల్లో రైతుకు మద్దతు ధర తో ధాన్యం కొనుగోలు చేసి రైతుల అకౌంట్లోకి వెంటనే డబ్బులు జమ చేస్తున్నామన్నారు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సన్న ధాన్యం కు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ప్రజాపాలన అందిస్తుందని భూధాన్ పోచంపల్లి జలాల్ పూర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన, అనంతరం పోచంపల్లి పట్టణంలో సుమారు తొమ్మిది కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

భూదాన్ జయంతి వజ్రోత్సవాల్లో భాగంగా భూ భారతి – భూదాన్ భూముల సమస్యలకు పరిష్కారం పై అవగాహన సదస్సులో పాల్గొనీ,జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భూదాన్ చేసిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు


# ఉపాధి కూలీలకు ట్రావలింగ్ చార్జీలు ఇవ్వాలి

- నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్లి పనిచేసిన గిట్టుబాటు గాని కూలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



**మంథని** ఉపాధి కూలీలు నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్లి అడవి ప్రాంతంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలి గిట్టుబాటు కావడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ ఆరోపించారు. శుక్రవారం మంథని మండలం మైదుపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు అడవి ప్రాంతంలో చేస్తున్న పని ప్రదేశాన్ని ఆయన సందర్శించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ మైదుపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు ఎర్రటి ఎండలో నాలుగు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి అడవి ప్రాంతంలో ఉపాధి పనులు చేస్తున్నారని వీరికి ట్రావెలింగ్ చార్జీలు ఇవ్వటం లేదని విమర్శించారు. ఇంత దూరం వచ్చి పనిచేసిన కూలి గిట్టుబాటు కావడం లేదని అన్నారు. పనిముట్లైన పార గడ్డపార తట్టలు కూలీలే కొనుకుంటున్నారని ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని విమర్శించారు. నాలుగు కిలోమీటర్లు పోయి వచ్చే క్రమంలో ప్రమాదాలు జరుగుచున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. పని ప్రదేశంలో కలిసే సౌకర్యాలు లేవని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఉపాధి కూలీలకు ట్రావెలింగ్ చార్జీలు ఇచ్చి రెండు నెలల కూలీల డబ్బులు విడుదల చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ల నాలుగు నెలల వేతనాలు ఇవ్వాలని పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తూండ్ల కనకయ్య తమ్మిశెట్టి మల్లయ్య ఇసంపల్లి శ్రీనివాస్ పంతంగి లక్ష్మి పెట్టం పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టం నివేదికలు అందించండి



**జయశంకర్ భూపాలపల్లి** అకాల వర్షాలకు దెబ్బ తిన్న వ్యవసాయ, వాణిజ్య పంటల నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ, ఉద్యాన అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల నివేదిక రూపకల్పనపై వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట నష్టం అంచనాలు ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. పంట నష్టం జరిగిన రైతులకు పరిహారం అందచేయుటకు ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్, జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన వన శాఖాధికారిగా సునీల్ కుమార్



**జయశంకర్ భూపాలపల్లి** జిల్లా ఉద్యాన వన శాఖాధి కారిగా పూర్తి అదనపు బాధ్యత అప్పగిస్తూ సంచాలకులు యాస్మిన్ బాషా ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు భాద్యతతో విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు 317 ఉత్తర్వులు మేరకు నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు. వెంకటేశ్వర్లు బదిలీతో జిల్లా ఉద్యాన శాఖ అధికారి పోస్టు ఖాళీ అయిన సందర్భంగా హార్టీ కల్చర్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎ సునీల్ కుమార్ కు జిల్లా ఉద్యాన వన శాఖాధి అధికారి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆ శాఖ సంచాలకుల ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఉద్యాన వన శాఖాధికారిగా నియమించబడిన సునీల్ కుమార్ గురువారం పదవి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు తన నియామకపు ఉత్తర్వులు ప్రతిని అందచేశారు.

# భర్త లేని నిరుపేద మహిళ బాత్రూం నిర్మాణనికి సహృదయ ఫౌండేషన్ యూ స్ ఏ., నీడ చేయుత.




**రామగుండం:** స్థానిక విటల్ నగర్ కి చెందిన బ.రమా భర్త 6 సంవత్సరాల క్రితం చనిపోయారు. ఇద్దరు పిల్లలతో ఒక రూమ్ లో నివసిస్తుంది.పాత గోడలు కావడంతో ఇంటి ముందరి గోడ, బాత్రూం కూడా కూలిపోయినది. దీంతో ఆర్థిక పరిస్థితి బాగలేని వీరు నిర్మాణం చేపట్టలేని పరిస్థితిలో ఉన్నారు. వీరి పరిస్థితి కీ తెలిసినవాళ్లు ఇటుకలు అందించిన సిమెంటు బస్తాలకీ, లేబర్ చార్జీలకు డబ్బులు లేవు. విషయం తెలుసుకున్న నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, సహృదయ ఫౌండేషన్ అమెరికాకు చెందిన ఫౌండర్ బిందు తడివాక గారికి తెలపగా. ఒంటరి మహిళలు పడుతున్న బాధ తనకు తెలుసునని ఇలాంటి వారికి తప్పక సాయం చేస్తానని వారి బాత్రూం నిర్మాణానికి అవసరమైన సిమెంటు, పైపులు, లేబర్ చార్జీలు ఇస్తానని తెలిపారు. దీంతో ఈరోజు విటల్ నగర్ లోని రమ ఇంటికి వెళ్లి నీడ ఆధ్వర్యంలో సహృదయ ఫౌండేషన్ సహకారం తో సిమెంటు బస్తాలు, లేబర్ లకు చార్జీలు అందించడం జరిగింది.. తొందరలో బాత్రూం నిర్మాణం, ఇంటి ముందర గోడ పూర్తి చేయాలని మేస్త్రీలను కోరడం జరిగింది. ఈ సందర్భంగా నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఎక్కడో ఉండి కూడా నిరుపేదలకు సాయం చేయడం అనేది బిందు తాడివాక గారికి చెల్లినదని ఇలాంటి మంచి మనసుకు ధన్యవాదములు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సామాజిక విద్యావేత్త సూర్యదేవర జ్యోతి, నసీమా భరోసా పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- ఎమ్మెల్యే దొంతి - వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే




**నర్సంపేట** గిర్నిబావి మండలం, మందపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలుకేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు.రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు ఏ గ్రేడ్కు రూ. 2320,కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు.నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని,లారీలలో మిల్లుల కు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు.రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.రవాణ,హమాలీ గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు తదిపరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాటి ముంజలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు



తాటి ముంజల్లో విటమిన్స్ ఐరన్, కాల్షియం, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం, థయామిన్, రైబో ఫ్లేవిన్, నియాసిస్, బీ – కాంప్లెక్స్ వంటివి ఉండి అనారోగ్య సమస్యల నుంచి కాపాడుతాయి.అలాగే తాటి ముంజల్లో ఉండే నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల వడదెబ్బ తగలకుండా శరీరాన్ని చల్లబరుస్తాయి. అంతేకాకుండా డీహైడ్రేషన్‌కు గురికాకుండా చేస్తాయి.తప్పకుండా వేసవిలో దొరికే తాటి ముంజలను తిని ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

# ప్రధాన కూడళ్లలో షీ టీం ప్రత్యేక నిఘ



**కమాన్ పూర్** ప్రధాన కూడళ్లలో నిరంతరం షీ టీం ఆధ్వర్యంలో నిఘా ఉంటుందని షీ టీం ఇన్చార్జి ఎస్ఐ లావణ్య అన్నారు. శుక్రవారంరామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో పాలకుర్తి మండలం బసంత్ నగర్ లోని వంద రోజుల పని చేసే మహిళలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్




స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, మరియు సీనియర్ మెట్ స్వప్న మరియు మహిళలు పాల్గొన్నారు.

## గింజ కటింగ్ లేకుండా

# ధాన్యం కొనుగోలు చేస్తున్నాం

- వడ్ల కొనుగోలులో పకడ్బంది చర్యలు..
- రైతులను మోసం చేసిన ప్రభుత్వం బి.ఆర్.ఎస్ మాత్రమే..
- ప్రజా ప్రభుత్వంలో చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించాం..
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ..

**గోదావరిఖని :** రైతు పండించిన గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ అన్నారు. శుక్రవారం నాడు పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్, పాలకుర్తి, గుంటూరు పల్లి, ఎల్కలపల్లి, కొత్తపల్లి, రామారావుపల్లి, తక్కలపల్లి, పుట్నూర్, గుడిపల్లి, జయారం, కుక్కలగూడూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పిస్తూ, దళారులు లేకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర లభించడంతో పాటు సకాలంలో చెల్లింపులు చేయబడతాయని ఎమ్మెల్యే వివరించారు

రైతులు ఎటువంటి మధ్యవర్తులు, దళారులు లేకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని విక్రయించవచ్చని సూచించారు. ప్రతి రైతుకు పూర్తి సమాచారం అందించేందుకు స్థానిక అధికారులు, గ్రామ వాలంటీర్లు సమన్వయంగా పనిచేస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే అయినా తరువాత మూడు సీజన్లు గింజ కటింగ్ లేకుండా రైతులు వారి ధాన్యం కొనడం జరిగింది ఈ నాలుగో పసలకు కూడా గింజ కటింగ్ ఉండదని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు రైతులు వారి ధాన్యము నుంచి క్వింటాలను 10నుంచి 15 కిలోల వరకు కొత్తబెట్టి రైతన్నను ఇబ్బందికి గురి చేశారని అన్నారు ఈ నియోజకవర్గం ఈ వేసంగి లో కూడా మన ప్రజా ప్రభుత్వం సహకారంతో ప్రతి పంటకు సాగు నీరు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభుత్వ అధికారులు, రైతు సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మున్సిపల్ కమిషనర్లతో

# మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్

- రేపు జరిగే స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహణపై దిశానిర్ధేశం చేసిన మంత్రి
- ఈనెల ఇ - చెక్ అనే థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలి
- షాపులు ,ఇళ్లలో ఉన్న ఎలక్ట్రానిక్ వేస్ట్ ను పూర్తిగా సేకరించాలి

**అమరావతి :** రేపు జరిగే స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు...ప్రతి నెలా మూడో శనివారం జరిగే స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై మంత్రి నారాయణ మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు...ఈ టెలికాన్ఫరెన్స్ కు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్,స్వచ్ఛాంధ్ర ఎండీ అనిల్ కుమార్ రెడ్డి,చైర్మన్ పట్టాభిరామ్ తో పాటు అన్ని మున్సిపాల్టీల కమిషనర్లు హాజరయ్యారు..కార్యక్రమం నిర్వహణ,చేయాల్సిన ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ దిశానిర్ధేశం చేసారు.

### ఈనెల థీమ్ - ఇ చెక్.

ఈ ఏడాది జనవరి నుంచి ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం జరుగుతుంది..ఒక్కో నెల ఒక్కో థీమ్ తో పన్నెండు నెలల పాటు క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా రాష్ట్రఆన్ని వందశాతం స్వచ్ఛతగా మార్చాలనేది సీఎం లక్ష్యం అని మంత్రి నారాయణ చెప్పారు...ఇప్పటికే మూడు నెలలు పూర్తికాగా ఈనెల అంటే 19 వ తేదీ శనివారం ఇ–చెక్ అనే థీమ్ తో కార్యక్రమం నిర్వహించాలని మంత్రి సూచించారు...వరుసగా మూడు నెలల పాటు సీఎం చంద్రబాబు ఏదో ఒక జిల్లాలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో కేవలం మున్సిపల్ కమిషనర్లు మాత్రమే కాకుండా అన్ని శాఖల అధికారులను,ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు..స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి కార్యక్రమం విజయవంతం అయ్యేలా తీసుకోవల్సిన చర్యలపై మంత్రి నా రాయణ అధికారులకు పలు సూచనలు చేసారు. ఇ– చెక్ అంటే అన్ని మున్సిపాల్టీలు,గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లు,దుకాణాల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పూర్తిగా సేకరించి రీయూజ్ చేయడం.దీనికోసం మున్సిపాల్టీల్లో ప్రత్యేకంగా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు..ఇప్పటికే మున్సిపాల్టీల్లో ఉన్న ఆర్ ఆర్ ఆర్ సెంటర్లను ఇ–వేస్ట్ కలెక్షన్ సెంటర్లుగా మార్చునున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు....ఈ సెంటర్లలో ఇ–వేస్ట్ ను సేకరించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు బాధ్యతలు అప్పగిస్తామన్నారు...ఇళ్లు,దుకాణాల్లో ఉన్న పాడైపోయిన మొబైల్ ఫోన్లు,టీవీలు,ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఇ–వేస్ట్ కలెక్షన్ సెంటర్లలో ఇవ్వడం ద్వారా వారికి తగినంత నగదు కూడా చెల్లిస్తారు..ఇదే సమయంలో మహిళలకు కూడా ఉపాధి కలగనుంది...రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాల్టీల్లో మొత్తం 222 ఇ–వేస్ట్ కలెక్షన్ సెంటర్లు అందుబాటులోకి రానున్నట్లు మంత్రి చెప్పారు...స్థానికంగా ఉండే మహిళా సంఘాల్లోని సభ్యులు కూడా ఇ–వేస్ట్ సేకరించేలా అవకాశం ఉంటుంది...ఇలా సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను రీయూజ్ చేసేందుకు ఉపయోగించేలా పలు కంపెనీలు ముందుకొస్తున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు.ఈ కార్యక్రమం శనివారం ఒక్క రోజు మాత్రమే కాకుండా ఇ– వేస్ట్ తొలగింపునకు నిత్యం అందుబాటులో కలెక్షన్ సెంటర్లు ఉండేలా ఏర్పాట్లు చేసామన్నారు.

SHARP న్యూస్ జాతీయ తెలుగు దినపత్రిక



# కర్ణాటకలో రోడ్డు ప్రమాదం

**- నలుగురు ఏపీవాసులు దుర్మరణంబెంగళూరు**

కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదం లో నలుగురు ఏపీవాసులు దుర్మరణం పాలయ్యారు. ట్రక్కు ను బొలెరో వాహనం ఢీకొంది. దాంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు హిందూపురం వాసులుగా గుర్తించారు. హిందూపురం నుంచి కర్ణాటక యాద్గిర్ జిల్లా షహార్పూర్కు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. మృతులు నాగరాజు, సోమ, నాగభూషణ్, మురళి.

వాటర్ స్కీం కి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి

## కావిడి. ఖాళీ బిందెలతో ఆదివాసి గిరిజనులు వినూత్నంగా ధర్నా

**అనకాపల్లి** అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ అజయ్ పురం గ్రామంలో 170 మంది జనాభా నివసిస్తున్నారు. 2019-20 సంవత్సరంలో 15వ ఆర్థిక సంఘం నిధులు నుండి 8 లక్షల 40 వేల రూపాయలు వాటర్ స్కీం ఏర్పాటు చేశారు. గత 15 రోజుల నుండి వాటర్ స్కీం కి విద్యుత్ సరఫరా లేకపోవడంతో. గ్రామంలో నీరు రావడం లేదు. దీనితో15 వ తేదీ ఆదివాసి గిరిజన మహిళలు వాటర్ ట్యాంక్ విక్కీ మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని. జల్జీవన్ మిషన్ ద్వారా వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయాలని ఆందోళన చేయడంతో. 16వ తేదీన పంచాయతీ కార్యదర్శి. ఆర్ డబ్ల్యూ ఎస్ జేఈ స్వయానా అజయ్ పురం గ్రామాన్ని వెళ్లి పరిస్థితి చేశారు. పంచాయతీ కార్యదర్శి గారు ఎలక్ట్రికల్ అధికారులకు వాటర్ స్కీం కి విద్యుత్ కనెక్షన్ ఇప్పించండి అని దరఖాస్తు పెట్టారు. నేటికీ విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో. అజయ్ పురం గ్రామం నుండి ఎర్ర కొండ దగ్గర్లో ఉన్నటువంటి కావిల్లు కట్టుకొని 3 కిలోమీటర్లు నడుచుకుంటూ సెలవులో నీళ్లు తెచ్చుకుంటున్నారు. సెలవులో నీళ్లు తాగడం వల్ల జలుబు. జ్వరాలు వస్తున్నాయి. తక్షణమే విద్యుత్ అధికారులు వాటర్ స్కీం కి విద్యుత్ సరఫరా చేయాలని. కావిల్లు ఖాళీ బిందెలతో ఆందోళన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాంగి చంద్రయ్య. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## వేగవరంలో అక్రమ అయిల్ దందా

**జంగారెడ్డిగూడెం** జంగారెడ్డిగూడెం మండలం వేగవరం జాతీయ రహదారి పక్కన డీజిల్ ఆయిల్ అక్రమ దందా జోరందుకుంది. ఎవరైనా వెళ్లి ఈ ఆయిల్ వ్యాపారం ఏమిటి అని అడగ్గా విలేకరులకు,అధికారులకు, మామూలు ఇస్తున్నాం అని అంటున్నారని ఆరోపణ వుంది. మాకు లైసెన్స్ ఉంది జిఎస్టి కడుతున్నాం అని ఆయిల్ వ్యాపారం యజమాని అంటున్నాడు. ఈ ఆయిల్ వ్యాపారం చేసుకునేందుకు లైసెన్స్ ఎవరు ఇచ్చారు..?దేనికి ఇచ్చారు..? అస్సలు అక్కడ జరిగేది ఏమిటి అన్న ప్రశ్నలకు సమాధానం లేదు. దీనిపై అధికారులు స్పందించి ఈ అక్రమ ఆయిల్ వ్యాపారానికి ఉన్న లైసెన్స్ ఏంటో దీనికి లైసెన్స్ ఇచ్చారో..? చూసి దానిపైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. .

## ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పించండి

**- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ పిలుపు..**



**బద్వేలు** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల్ని ప్రభుత్వ బడులలో చేర్పించడం కోసం జరుగుతున్న ప్రచారంలో భాగంగా బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మి రాజా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ట్రెజరర్ నరసింహారావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి అలాగే మంచి మధ్యాహ్న భోజన పథకం అమలు చేయటం ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థిని మార్కుల యంత్రాలుగా కాకుండా ఆల్ రౌండ్ డెవలప్మెంట్ సాధించటం కోసం ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు బ్యాగు బెల్టు టై ఏకరూప దుస్తులు గుడ్లు రుచికరమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ఎలాంటి రుసుము చెల్లింపు లేకుండా ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి పిల్లవానికి అమ్మకు వందనం రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటిలో చదువుతున్న పిల్లలందరికీ అందించటం మరో మంచి అవకాశం కల్పించింది అన్నారు.అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా బడి ఈడు పిల్లలను అందరినీ వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ గా విజ్ఞప్తి చేయుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువుల పలువురు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను తారకరామ నగర్ ఎంపీపీ స్కూల్ నందు 13 మందిని చేర్పించడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి వారి తల్లిదండ్రులు ఎంతో ఉచ్చుకత కనబరిచారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామమూర్తి పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

## ఏసుక్రీస్తు పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగును

**సి.బెళగల్** సి.బెళగల్ మండల వ్యాప్తంగా శుక్రవారం చర్చిలలో గుడ్ ఫ్రైడే ఆరాధనలు క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గుడ్ ఫ్రైడే అంటే సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఏసుక్రీస్తు సిలువపై ప్రాణాలు అర్పించిన రోజును గుడ్ ఫ్రైడే అంటారు. గుడ్ ఫ్రైడే రోజు క్రైస్తవులు ఉదయం నుండి ఉపవాసం ఉండి భక్తిశ్రద్ధలతో యేసు క్రీస్తుని ఆరాధిస్తారు. ఈ సందర్భంగా పోలకల్ హోసన్నా మందిరంలో క్రైస్తవ సోదరులను ఉద్దేశించి పాస్టర్ ఏసుదాసు గారు ప్రసంగిస్తూ మన యతిక్రమ క్రియలను బట్టి ఏసుక్రీస్తు గాయపరచబడును, మన దోషమును బట్టి ఆయన నలుగ గొట్టబడెను, సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది. మనము బ్రతికినను ప్రభువు కోసమే బ్రతుకుచున్నాము. చనిపోయినను ప్రభు కోసమే చనిపోవుచున్నాము. కాబట్టి మనము బ్రతికినను, చనిపోయిన ప్రభువారమై ఉన్నా ము అని క్రైస్తవులు ఉపదేశించి ప్రసంగించారు.

## రోడ్డు ప్రమాదంలో పాస్టర్ కుటుంబానికి గాయాలు

**కోదాడ** అనంతగిరి మండలం రాగాపురం గ్రామ శివారులో ఒక లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. బైక్ మీద ప్రయాణిస్తున్న ఐదుగురిలో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ద్విచక్ర వాహనంపై పాస్టర్ శ్యాంసుందర్ , భార్య, పాప, ఇద్దరు కొడుకులు ప్రయాణిస్తున్నారు. కోదాడ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన కుటుంబంగా గుర్తించారు. గుడ్ ఫ్రైడే కావడం తో కోదాడ నుండి దేవుని వాక్యం చెప్పడానికి త్రిపురవరం చర్చ కు వెళ్తుండగా ఘటన జరిగింది. గాయపడినవారిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడినుంచి మెరుగైన వైద్యం కోసం సూర్యాపేట జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## అసైన్డ్ భూములు అన్యాక్రాంతం అయ్యాయి

**హైదరాబాద్** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షల ఎకరాల అసైన్డ్ భూములను గడిచిన కొన్ని ఏళ్లలో అడ్రస్ లేకుండా చేసి, అన్యాక్రాంతం చేసారని దక్షిణాది జేఏసీ చైర్మన్ గాలి వినోద్ కుమార్ మండిపడ్డారు. రేపు ఇందిరా పార్కు వద్ద జరిగే హలో అసైన్డ్ చలో ఇందిరా పార్కు మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ తార్నాకలో మీడియా సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వాలు బడా పారిశ్రామికవేత్తల కోసం ల్యాండ్ పూలింగ్ చేసి వారికి స్థలాలను మొత్తం దోచిపెట్టిందన్నారు. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 24 లక్షల 35000 ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది అన్నారు. ఐదు లక్షల 35000 ఎకరాల భూములను ధరణి వచ్చాక కూడా ధరనిలో నమోదు చేయలేదని ఆరోపించారు. ఇందిరమ్మ హయాంలో నక్సలైట్ల ప్రభావం ఎక్కువగా ఉందని దున్నేవాడిదే భూమి అని నినాదంతో పేద ప్రజలకు భూములు పంచిందన్నారు. అలాంటి భూములను మొత్తం ఆక్రమించేసారని అన్నారు

## ప్రజా,శాంతి భద్రతల పరిరక్షణ కోసం జగిత్యాలలో అర్ధరాత్రి పోలీసుల ప్రత్యేక తనిఖీలు




**జగిత్యాల :** శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు ప్రధాన ప్రాధాన్యత ఇస్తూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలమేరకు జగిత్యాల పట్టణంలో పోలీసు అధికారులు గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకూ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు . రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చు అని జిల్లా ఎస్పీ ఆలోచన మేరకు జగిత్యాల పట్టణం లోని ప్రదాన కూడలు,బస్ స్టాండ్,చౌరస్తాల్లో, రహదారి పాయింట్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిషేధిత మత్తుపదార్థాలు, ఇతర చట్టవిరుద్ధ వస్తువులను గుర్తించేందుకు శిక్షణ పొందిన నార్కోటిక్ డాగ్ స్క్వాడ్లతో , బాంబ్ స్క్వాడ్ సిబ్బందితో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశం:నేరాలు నివారించడం ,నిషేధిత మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణా నిరోధించడం,చట్టవిరుద్ధ చర్యలపై పటిష్ట నిఘా పెట్టడం మరియు అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచి వారి వివరాలను అడగడం జరిగింది. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 కి సమాచారం అందించాలని సూచించారు.సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

## వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింలపై దాడి

**కోరుట్ల :** వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లుతో ముస్లిం మైనార్టీ సమాజంపై బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దాడులకు తెగబడిందని కోరుట్ల మైనార్టీ నాయకులు ఆరోపించారు.. . వర్ఫ్ బోర్డును నిర్వీర్యపరిచే క్రమంలో భాగంగా పెద్ద ఎత్తున కుట్రలకు కేంద్రం తెరతీసిందని ఆన్నారు.వక్ఫ్ సవరణ బిల్లును నిరసిస్తూ కోరుట్ల ముస్లిం మైనార్టీలు శుక్రవారం నమాజు అనంతరం అన్ని మసీదులలో ముస్లిం సోదరులు ప్లకార్డులతో,చేతికి నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు ,మత పెద్దలు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలను అణగదొక్కేందుకు కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలు తెచ్చిందని, నల్ల చట్టాలు రద్దయ్యేవరకు అలుపెరుగని పోరాటం చేస్తామని తెలిపారు .ముస్లింలను దేశంలో ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చేందుకు కుట్రలు పన్ను తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే తొంభై శాతం మేర వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయని, మిగిలిన ఆ కొద్ది ఆస్తులను ఆక్రమించుకునేందుకు కేంద్రం కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా న్యాయ స్థానాల్లో నిరంతరం పోరాటం చేయడంతో పాటు ముస్లిం మైనార్టీలను నల్ల చట్టాలపై చైతన్య పరుస్తామని మైనార్టీలను ఏకీకృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, వివిధ మసీదుల కమిటీ సభ్యులు,మౌలానాలు, మౌజన్లు, ఇమామ్లు,మత గురువులు,మత పెద్దలు, ముస్లిం యువత తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ చేసేవారిక అవగాహన

**- ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్**

**సిద్దిపేట** ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ సిద్దిపేటలో మాట్లాడుతూ ప్రతి 2.5 గంటలకు వాహనాన్ని ఆపి 5-6 నిమిషాలు నడవడం టీ లేదా కాఫీ తాగడం అవసరం.రహదారి హిప్నాసిస్ అనేది చాలా మంది డ్రైవర్లకు తెలియని శారీరక మరియు మానసిక స్థితి.డ్రైవింగ్ ప్రారంభించిన 2.5 గంటల తర్వాత రహదారి హిప్నాసిస్ ప్రారంభమవుతుంది. హిప్నటైజ్ అయిన డ్రైవర్‌కు కళ్ళు తెరిచి ఉన్నా, మెదడు దృష్టిలోకి వచ్చే దృశ్యాలను రికార్డ్ చేయదు విశ్లేషించదు.

ఈ హిప్నాసిస్ వలన, ముందున్న వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టే ప్రమాదం పెరుగుతుంది ఇది ప్రధానమైన ప్రమాదకరమైన పరిణామం. రహదారి హిప్నాసిస్ ఉన్న డ్రైవర్ ఢీకొన్న క్షణానికి ముందు గడిచిన 15 నిమిషాల్లో ఏమీ గుర్తుపట్టలేడు. అతను తన వాహన వేగం, లేదా ముందున్న వాహనం వేగాన్ని గ్రహించలేడు. ఢీకొట్టే వేగం సాధారణంగా 140 కి.మీ. కంటే ఎక్కువగా ఉంటుంది.దీనిని నివారించాలంటే, ప్రతి 2.5 గంటలకు వాహనాన్ని ఆపి, 5-6 నిమిషాలు నడవడం, టీ లేదా కాఫీ తాగడం అవసరం.డ్రైవింగ్ సమయంలో చుట్టు పక్కల వాహనాలు, ప్రదేశాలు గమనించడం మరియు గుర్తుంచుకోవడం ముఖ్యం.గత 15 నిమిషాల నుంచి ఏమీ గుర్తులేక పోతే, అది ప్రమాద సంకేతం మీరే మృత్యు ప్రాంతంలోకి ప్రవేశిస్తున్నారని అర్థం. రహదారి హిప్నాసిస్ ఎక్కువగా రాత్రిపూట జరుగుతుంది. ప్రయాణీకులు నిద్రలో ఉండగా, డ్రైవర్‌కు నిద్ర వత్తిడి ఎక్కువగా ఉంటుంది. అందువల్ల డ్రైవర్ తప్పనిసరిగా విశ్రాంతి తీసుకోవాలి. కళ్ళు తెరిచినా, మనసు మూసుకుపోతే ప్రమాదాలు తప్పవు.కాబట్టి సురక్షితంగా ఉండండి. సురక్షితంగా డ్రైవ్ చెయ్యండి ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ తెలిపారు.

## బాధినేహాల్ తమ్మి రెడ్డి వారి ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య పరీక్షలు

**- మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- బాధినేహాల్ నాయకులు లక్ష్మిరెడ్డి**

**కౌతాళం** రావు సాహెబ్ బదినేహళ్ తమ్మిరెడ్డి వారి సత్రం కమిటీ సౌజన్యంతో మండల గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఆసక్తి గలవారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వైసిపి సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి మరియు బదినేహళ్ పద్మావతమ్మ విశ్వనాథ్ రెడ్డి పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఆదోనిలో రావు సాహెబ్ బాధినేహాల్ తమ్మిరెడ్డి వారి సత్రం భవనం పెద్ద పోస్ట్ ఆఫీస్ ముందు ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్ మరియు గుండె,కిడ్నీ వైద్య పరీక్షలు ఏప్రిల్ 30వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ఆధార్ కార్డు. ఆరోగ్యశ్రీ కార్డు, తెల్ల రేషన్ కార్డు,రెండు పాస్పోర్ట్ ఫోటోలు,మరియు వారి దగ్గర ఉన్న సెల్ ఫోన్ నెంబర్ కాంటాక్ట్ నెంబర్ ఏప్రిల్ 28,,29 లోపల నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత కిడ్నీ వైద్య పరీక్షలు బీపీ,షుగర్, సిబిపి, సి యు సి,ఉచితంగా గుండె పరీక్షలు ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, లిపిడ్ ప్రొఫైల్, ఈసీజీ, టుడి ఎకో,టిఎంటి, గల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

అలాగే వైద్య నిపుణులచే ఉచితంగా కంటి పరీక్షలు చేయబడును కంటి ఆపరేషన్లు అవసరమైనచో వారికి అత్యాధునికమైన లెన్స్ కూడా ఉచితంగా అమర్చబడును శిబిరంలో కంటి ఆపరేషన్ అవసరమైన వారికి అదే రోజు నంద్యాలలో తీసుకెళ్లి శాంతిరం హాస్పిటల్ నందు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయబడును ఆ ప్రశ్న కొరకు వెళ్లిన వారికి నంద్యాలలో భోజనము వసతి ఇతర సౌకర్యములు ఉచితంగా కల్పించబడును. అని పేర్కొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించిన సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు



**సిద్దిపేట** పాత బస్టాండ్ వద్ద అందాజ 60 సంవత్సరాలు పైబడిన దుద్దెడ గ్రామానికి చెందిన వ్యక్తి నడుచుకుంటూ వెళ్తుండగా ఒక ద్విచక్ర వాహనదారుడు టక్కరు ఇవ్వగా అతను సొమ్మసిల్లి రోడ్డు పైన పడిపోగా వెంటనే అక్కడ ట్రాఫిక్ డ్యూటీ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు రాజేష్, కమలాకర్ వెంటనే మోటార్ సైకిల్ అతనిని పట్టుకొని వెంట అంబులెన్స్ కు ఫోన్ చేసి 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి అంబులెన్స్ లో గాయపడిన వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి మోటార్ సైకిల్ నడిపిన వ్యక్తిని సిద్దిపేట వన్ టౌన్ పోలీసులకు అప్పగించడం జరిగింది.రోడ్డు ప్రమాదం జరిగి పడిపోయిన వ్యక్తిని గమనించి మానవత్వాన్ని చాటి ఇరువురు కానిస్టేబుళ్లు వెంటనే అతని వద్దకు వెళ్లి పైకి లేపి నీళ్లు తాగిపించి 108 అంబులెన్స్ కి ఫోన్ చేసి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి వారి బంధువులకు సమాచారం అందించారు. ఇరువురు కానిస్టేబుల్ చేసిన సేవలను గుర్తించిన ప్రజలు అభినందించారు.

## కౌతాళంలో కమెల వేలం పాట రద్దు చేయండి



**కౌతాళం** కౌతాళం పంచాయతీలో ఇటీవల నిర్వహించిన కమేలా వేలం పాటను రద్దు చేయాలని ఖురైసి కమ్యూనిటీ సిబ్బంది కోరారు. గురువారం డి ఎల్ పి ఓ నూర్జహాన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కటిక వృత్తి కార్మికులు వాసిమ్, ఖాసీం వలీ, మహబూబ్, ఇబ్రహీం, గౌస్ మోద్దీన్, జాంగిర్ షబ్బీర్ ఖాదర్ బాష మాట్లాడుతూ పెద్దకడబూరు, మంత్రాలయం, కోసిగి మండలాల్లో లేని నిబంధన కౌతాళం లో ఉండడంపై తమ బాధలను వ్యక్తం చేశారు. చికెన్ అంగడిల పై రుసుం నిబంధన అమలు చేయడంతో నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ తరపున కమేలాకు స్థలం కేటాయించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. సంబంధిత అధికారులు తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.

## ఈవో బంగ్లాలోకి నాగుపాము పట్టుకోబోతే కాటు



**తిరుమల :** టీటీడీ గోశాల వివాదం వేళ ఈవో బంగ్లాలోకి నాగుపాము పట్టుకోబోతే కాటు టీటీడీ గోశాల వివాదం నేపథ్యంలో ఒక్కసారిగా సంచలనం రేపే ఘటన చోటుచేసుకుంది. టీటీడీ ఈవో శ్యామలారావు నివసిస్తున్న బంగ్లాలోకి ఓ నాగుపాము ప్రవేశించింది. పామును పట్టుకొని గోనె సంచిలో వేసే క్రమంలో టీటీడీ రిటైర్డ్ ఉద్యోగి ఒకరిని కాటేసింది. ఈ ఘటన ఇప్పుడు భక్తుల్లో కలకలం రేపుతోంది. ప్రస్తుతం జరుగుతున్న గోశాళ వివాదం నేపథ్యంలో నాగుపాము బంగ్లాలోకి రావడం, కాటేయడంపై భక్తులు రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు.

## బేగంపేటలో శ్రీపాద స్మారక బస్ షెల్టర్ ఘనంగా భూమి పూజ



**కమాన్ పూర్** రామగిరి మండలం బేగంపేటలోని ప్రధాన చౌరస్తాలో మాజీ శాసనసభాపతి దివంగత స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు స్మారక బస్సు షెల్టర్ కు శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కట్టడాలను కూల్చివేసి గ్రామ ప్రజలకు నిలువ నీడ లేకుండా చేశారనీ అయితే పడగొడితే నిలబెడతామని కూల్చేస్తే పునర్నిర్మిస్తామన్నారు.ఇప్పటికే గ్రామంలో వాడవాడలా మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కొన్ని రోజుల క్రితం బస్టాండ్ స్థలంలోనే మంత్రి శ్రీధర్ బాబు నూతన బోరు వేయించారని దాసరి శివ గుర్తు చేశారు.కార్యక్రమంలో బేగంపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్ రామగిరి మండల నాయకులు బర్ల శ్రీనివాస్ ముస్త్యాల శ్రీనివాస్ కాటం సత్యం అవినాష్ గౌడ్ అనవేన రాయమల్లు మాతంగి కుమార్ బొంతల రవి జట్టవేన రంజిత్ శ్రీమంతుల లచ్చులు దుర్గి కొమురయ్య బాణాల వీరాచారి గోవిందుల రాజీరు ఎస్ కె కాజా పాషా గూడెల్లి సురేష్ ఏట రమేష్ ఇల్లందుల సంజీవ్ ఊదరి రవీందర్ సుద్దాల సంపత్ సిరిపురం శ్రీనివాస్ ఊదరి రమేష్ బొంతల రమేష్ చొప్పరి సంజీవ్ తాళ్లపల్లి రాజు గౌడ్ ఊదరి రమేష్ కెక్కర్ల సతీష్ ఊదరి కిషన్ గుర్రాల రాయమల్లు కుంట శంకర్ రేగళ్ల రాజేశం అంకతి కుమార్ గుండా శ్రీనివాస్ ఇల్లందుల బాపు పేరం రాజేశం సుద్దాల రాజేష్ గుడిసెల సందీప్ ఊదరి రవి గుండా కుమార్ ఇల్లందుల సతీష్ రావికంటి రాజన్న కైలాస కేదారి కోరకొప్పుల కాశినాదం కందుకూరి నవీన్ రామగిరి రామకృష్ణ సింగరవేణ మల్లయ్య తాళ్లపల్లి అంజయ్య గోగుల శంకర్ మహేష్ మహిళా నేతలు కెక్కేర్ల స్వరూప గుర్రాల శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ తొలి అంతరిక్ష ఉపగ్రహం ఆర్యభట

### -సోవియట్ భూభాగం నుంచి ప్రయోగించింది ఈరోజే

ఆర్యభట్ట భారతదేశం తయారుచేసిన మొట్టమొదటి కృత్రిమ ఉపగ్రహం. ప్రాచీన భారత ఖగోళశాస్త్రవేత్త, గణితశాస్త్రజ్ఞుడు, జ్యోతిష్కుడూ అయిన ఆర్యభట్ట జ్ఞాపకార్థం ఈ ఉపగ్రహానికి ఆర్యభట్ట అని నామకరణం చేసారు.1975 సంవత్సరం నాటికి భారతదేశానికి ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టే సాంకేతిక విజ్ఞానం అందుబాటులో లేదు.అందువలన అప్పటికి భారతదేశానికి మిత్రదేశమైన సోవియట్ యూనియన్ సహకారంతో వారి దేశంలోని అతరిక్ష ప్రయోగ కేంద్రం నుండి ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ప్రయోగించారు. అంతరిక్ష విజ్ఞానంలో పరిణతి, అభివృద్ధి సాంధించటం కోసం, ఆర్యభట్ట ఉపగ్రహాన్ని భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తయారు చేసింది. ఆర్యభట్ట ఉపగ్రహాన్ని సోవియట్ యూనియన్ లోని కాపుస్తిన్ యార్ లోని అంతరిక్ష వాహన ప్రయోగ కేంద్రం నుండి కాస్మోస్-3యం అనే ఉపగ్రహ వాహక రాకెట్ సహాయంతో 1975 ఏప్రిల్ 19 న విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టారు.ఈ ఉపగ్రహ ప్రయోగం నిమిత్తమై ఇండియా, సోవియట్ యూనియన్ మధ్య యు ఆర్ రావు సారథ్యంలో 1972 లో అంగీకారం కుదిరింది. ఉపగ్రహం ప్రయోగించినందుకు ప్రతి ఫలంగా సోవియట్ యూనియన్ భారత రేవుల నుండి, ఓడల నుండి లాచింగ్ వాహనాల జాడలు పట్టుటకు (ట్రాకింగు) వారికి భారతదేశం అనుమతి ఇచ్చింది.96.46 నిమిషాల ప్రదక్షిణ కాలం పట్టు కక్ష్యలో, 611 కిలోమీటర్ల అపోజీ (భూమినుండి ఎక్కువదూరం), 568 కిలోమీటర్ల పెరిజీ (భూమినుండి దగ్గరిదూరం) ఎత్తులో, 50.6 డిగ్రీల ఏటవాలులో ఉండే కక్ష్యలో ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టారు. ఈ ఉపగ్రహ ప్రయోగ ఉద్దేశం ఎక్సు కిరణాల అధ్యయనం , భౌతిక, రసాయనిక విధానాధ్యయనం, సూర్య సంబంధిత విజ్ఞాన అధ్యాయనం. ఈ ఉపగ్రహం 1.5 మీటర్ల వ్యాసంతో, 26 పార్శ్వాలు కలిగి ఉంటుంది. ఉపగ్రహపు పైని, క్రింది భాగాలు మినహాయించి అన్ని పార్శ్వాల మీద సౌర ఫలకాలు అమర్చారు. ప్రయోగించిన నాలుగు రోజుల తరువాత, 60 ప్రదక్షణలు పూర్తయిన తరువాత, ఉపగ్రహంలో విద్యుదుత్పత్తిలో లోపం వలన, ఇది పనిచెయ్యడం మానివేసింది. సోవియట్ యూనియన్ మీడియా వార్తల ప్రకారం ఈ ఉపగ్రహం అటు తరువాత కూడా కొంతకాలం వరకు పనిచేసి సమాచారాన్ని పంపినట్లు తెలుస్తున్నది. ఈ ఉపగ్రహం తిరిగి 1992 ఫిబ్రవరి 11 న భూవాతావరణంలో ప్రవేశించింది.

# ఏపీ బీజేపీ కొత్త ఛీఫ్...

ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పార్టీలో పోటా పోటీ వాతావరణం నెలకొంది. రాష్ట్ర బిజెపి నేతలు ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండడం.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నడుస్తుండడంతో ఏపీ బీజేపీ అధ్యక్ష పదవికి విపరీతమైన పోటీ నెలకొంది. దీంతో హై కమాండ్ అన్ని సమీకరణలను పరిగణలోకి తీసుకొని ఒక నిర్ణయానికి రానుంది. అయితే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన నేతలు ఆశావహులుగా ఉన్నారు. ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈసారి రాయలసీమకు అధ్యక్ష పదవి దక్కే అవకాశం ఉంది. అది కూడా ఎవరూ ఊహించని నేతకు అధ్యక్ష పదవి వరించనున్నట్లు సమాచారం.ఏపీ బీజేపీ చీఫ్ గా పురందేశ్వరిఎంపికై రెండు సంవత్సరాలు పూర్తవుతోంది. ఆమె స్థానంలో కొత్త అధ్యక్షుడు ఎంపిక అనివార్యంగా మారింది. దీంతో రకరకాల పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఎవరి ప్రయత్నాలు వారు ఉన్నారు. అదే సమయంలో ఒక ఏడాది పాటు పురందేశ్వరి పదవి కొనసాగింపు పైన చర్చ జరుగుతోంది. మొన్న మధ్యన అమిత్ షా ఏపీకి వచ్చారు. ఆ సమయంలో పురందేశ్వరి ప్రత్యేక విన్నపం చేసినట్లు తెలుస్తోంది. ఏడాది పాటు తన పదవిని కొనసాగించాలని ఆమె కోరినట్లు అప్పట్లో ప్రచారం నడిచింది. అయితే ఇప్పుడు మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆమెకు కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఆమె స్థానంలో కొత్త అధ్యక్షుడు రావడం ఖాయమని తేలింది. అయితే ఎవరిని ఎంపిక చేయాలి అన్నదానిపై బిజెపి హై కమాండ్ వడబోత చేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే ఈసారి బీసీలకు కానీ.. రెడ్డి సామాజిక వర్గానికి కానీ బిజెపి అధ్యక్ష పదవి ఇవ్వాలన్నది హై కమాండ్ ఉద్దేశం. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్రకు చెందిన మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్పేరు ప్రముఖంగా వినిపించింది. మరోవైపు శ్రీకాకుళం జిల్లాకు చెందిన పూడి తిరుపతిరావు సైతం పదవిని ఆశిస్తున్నారు. సుదీర్ఘకాలం ఆయన బిజెపిలో కొనసాగుతూ వచ్చారు. మరోవైపు జివిఎల్ నరసింహం పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన సైతం సుదీర్ఘకాలం బిజెపిలో పని చేశారు. రాజ్యసభ సభ్యుడిగా కూడా ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఎంపీ టికెట్ ఆశించారు. కానీ వివిధ సమీకరణల్లో ఆయనకు ఛాన్స్ దక్కలేదు. ఇప్పుడు అధ్యక్ష పదవి పై సైతం ఆశలు పెట్టుకున్నారు. రెడ్డి సామాజిక వర్గానికి అధ్యక్ష పదవి ఇవ్వడం ద్వారా రెండు రకాల ప్రయోజనాలు ఆశిస్తోంది బిజెపి హై కమాండ్. రాయలసీమలో పార్టీ బలోపేతంతో పాటు రెడ్డి సామాజిక వర్గం అభిమానాన్ని చూరగొనాలని చూస్తోంది. అయితే ఆ స్థాయిలో చూస్తే మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి కనిపిస్తున్నారు. అయితే ఆయన ఇటీవలే బిజెపిలో చేరారు. కొత్తగా చేరిన కిరణ్ కుమార్ విషయంలో అభ్యంతరాలు వస్తున్నాయి. మరోవైపు విష్ణువర్ధన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. బిజెపి అనుబంధ సంఘాలతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. కానీ ఆయన టిడిపికి వ్యతిరేకం అన్న ముద్ర ఉంది. ప్రస్తుతం పొత్తు సజావుగా కొనసాగుతున్న వేళ విష్ణువర్ధన్ రెడ్డికి ఇస్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని బిజెపి పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. అయితే అనూహ్యంగా పులివెందులకు చెందిన సింగారెడ్డి రామచంద్రారెడ్డి పేరు దాదాపు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. కడప జిల్లాకు చెందిన సీఎం రమేష్ రామచంద్ర రెడ్డి కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అనకాపల్లి ఎంపీగా ఉన్న ఆయనకు హై కమాండ్ వద్ద మంచి పలుకుబడి ఉంది. పైగా జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో హై కమాండ్ సైతం ఆమోదం ముద్ర వేసినట్లు తెలుస్తోంది. సింగారెడ్డి రామచంద్రారెడ్డి పేరును కొద్ది రోజుల్లో అనౌన్స్ చేస్తారని ప్రచారం జరుగుతోంది.

## ఇద్దరు చిన్నారులను కాపాడిన తిరుమల పోలీసులు

**తిరుమల** వరాహస్వామి అతిథి గృహం పార్కింగ్ వద్ద ఊపిరి ఆడకకుండా కారులో ఉన్న చిన్నారులను పోలీసులు కాపాడారు. టాక్సీ డ్రైవర్లు కారులో ఉన్న చిన్నారులను గుర్తించారు. వెంటనే తిరుమల ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కారు అద్దాలను పగలకొట్టి చిన్నారులను రక్షించారు. వెంటనే తిరుమల అశ్విని ఆస్పత్రికి తరలించారు. చిన్నారుల తల్లిదండ్రులు నడకమార్గంలో రావడంతో పెద్దనాన్న గంగయ్య పిల్లలను నిర్లక్ష్యంగా కారులో వదిలివెళ్లినట్లు గుర్తించారు. చిన్నారులను నిర్లక్ష్యంగా వదిలివెళ్లిన చిన్నారుల పెద్దనాన్నపై ట్రాఫిక్ సిబ్బంది పోలీసులకు పిర్యాదు చేసారు.

## ఐపీఎల్‌లో ఫిక్సింగ్...అనుమానాలు

**హైదరాబాద్ :** ఐపిఎల్ 2025లో మ్యాచ్ ఫిక్సింగ్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయా? తెర వెనక ఐపీఎల్ జట్లను నయానా భయానా లొంగదీసుకోవటానికి హైదరాబాద్ కేంద్రంగా లాబీయింగ్ నడుస్తోందా? హైదరాబాద్?లోనే ఓ బడా వ్యాపారవేత్త ఈ ఐపీఎల్ మ్యాచ్ ఫిక్సింగ్ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశాడా? అంటే అవుననే సమాధానం వస్తుంది. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్ని ఐపీఎల్ జట్ల ఆటగాళ్లకు బీసీసీఐ వార్నింగ్ ఇచ్చింది. ఐపీఎల్ సీజన్ వచ్చిందంటే చాలు.. ఏదో ఒక వివాదం లేకుండా సీజన్ పూర్తి కాదు. తాజాగా జరుగుతున్న సీజన్ అందుకు మినహాయింపు కాదు. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో ఐపీఎల్ సీజన్‌లో వెలుగు చూస్తున్న వివాదాలు కొంత తగ్గాయన్న మాట వినిపిస్తోంది. అందుకు చెక్ పడేలా.. తాజాగా బీసీసీఐ నేరుగా రంగంలోకి దిగటం.. స్పష్టమైన హెచ్చరికను జారీ చేయటం సంచలనంగా మారింది.ఐపీఎల్ ఎడిషన్ 18 రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే దాదాపు అన్ని జట్లు సగం మ్యాచులు ఆడేశాయి. మరో ఆఫ్ సీజన్ మిగిలి ఉంది. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఫస్ట్ హాఫ్ సక్సెస్?ఫుల్?గా కంప్లీట్ అయ్యింది. ఓ వైపు పరుగుల వరద పారుతుండగా.. కొన్ని మ్యాచుల్లో బౌలర్ల అద్భుత ప్రదర్శనతో ఓడిపోయే మ్యాచ్?లను కూడా టర్న్ చేశారు. ఇలా ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగుతోన్న ఐపీఎల్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఐపీఎల్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యాపారి చట్టవ్యతిరేక పనులు చేసేలా వ్యక్తుల్ని ఒత్తిడికి గురి చేస్తున్నట్లుగా బీసీసీఐ వెల్లడించింది. ఈ సందర్భంగా ఐపీఎల్‌తో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది.

ఆ వ్యాపారి విషయంలో జాగ్రత్తగా ఉండండి. క్రికెటర్లు.. కోచ్‌లు.. సహాయ సిబ్బంది.. వ్యాఖ్యాతలు.. ఐపీఎల్‌తో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేసింది. అలాగే అతనికి దూరంగా ఉండాలని ఐపీఎల్ జట్లకు.. బీసీసీఐ హెచ్చరించడం సంచలనంగా మారింది.అయితే గతంలో క్రికెట్ బెట్టింగ్స్, మ్యాచ్ ఫిక్సింగ్?లు చేసిన అనుభవం ఆ వ్యాపారవేత్తకు ఉందని.. అతడికి పంటర్లు, బుకీలతో దగ్గరి సంబంధాలు ఉన్నాయని బీసీసీఐ పేర్కొంది. అతడు మళ్లీ యాక్టివ్ అయ్యాడని, మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు జట్టు యజమానులుఆటగాళ్లను కలిసేందుకు ట్రై చేస్తున్నాడని.. అతడితో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. డబ్బే కాకుండా విలువైన వస్తువులు, గిఫ్ట్?లు ఎరగా వేస్తాడనీ, కుటుంబ సభ్యులకు కూడా విలువైన గిఫ్టులు పంపి రొంపిలోకి లాగుతాడని హెచ్చరించింది. అతడితో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఇప్పటికే అతడు ఎవరినైనా సంప్రదిస్తే తమకు సమాచారం అందించాలని సూచించింది.

బుకీల వలలో చిక్కుకుని భవిష్యత్ పాడు చేసుకోవద్దని హెచ్చరించింది.ఎవరీ హైదరాబాదీ వ్యాపారి? అన్న చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది. గతంలో ఎప్పుడూ ఈ విధంగా ఒక బిగ్ షాట్ ను ఉద్దేశించి ఈ తరహా వార్నింగ్ లు ఇచ్చింది లేదని చెబుతున్నారు. ఐపీఎల్ వ్యక్తులతో స్నేహం చేయటానికి.. సంబంధాలు పెంచుకోవటానికి సదరు వ్యాపారి ప్రయత్నిస్తున్నట్లుగా బీసీసీఐ పేర్కొంది. ఖరీదైన బహుమతులతో బుట్టలో వేసుకోవటం అనే వ్యూహాన్ని అమలు చేస్తున్న సదరు వ్యాపారి.. ఇప్పటికే పలువురికి ఖరీదైన బహుమతుల్ని ఇచ్చి కొందరితో పరిచయాలు పెంచుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

# పాతబస్తీలో మెట్రో సవాల్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో మెట్రో రైలు పట్టాలెక్కిన నాటి నుంచి నగరంలో ట్రాఫిక్ రూపురేఖలే మారిపోయాయి. మెట్రో నడిచే మార్గాల్లో అభివృద్ధి సైతం అంతే వేగంగా పెరిగిపోయింది. రియల్ ఎస్టేట్ ప్రభావం సైతం ఊహించని స్థాయికి చేరింది. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, పెరిగిన ఉపాధి అవకాశాలు.. ఇలా ఒక్కమాటలో చెప్పాలంటే మెట్రో ఏర్పాటుకు ముందు హైదరాబాద్, ఏర్పాటు తరువాత హైదరాబాద్ అనేంతలా నగరంలో ఊహించని మార్పులు చకచకా జరిగిపోయాయి. ఫేజ్ వన్‌లో నగరంలోని ప్రధాన మార్గాలను కలుపుతూ మెట్రో స్టేషన్ల నిర్మాణం జరిగింది. దాదాపు ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉండే ప్రాంతాల్లో మెట్రో ఏర్పాటుతో ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు చాలావరకూ తగ్గాయి. అయితే నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ ఏరియా మీదుగా మాత్రం మెట్రో ఏర్పాటు జరగలేదు. రాజకీయ, ఆర్థిక కారణాలతో మెట్రోకు ఇన్నాళ్లు మోక్షం కలగలేదు. తాజాగా మెట్రో ఏర్పాటుకు మోక్షం లభించడంతో ఓల్డ్ సిటీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.హైదరాబాద్ మెట్రో నిర్మాణం మొదటి దశలోనే ఓల్డ్ సిటీ మీదుగా లేన్ వేసేందుకు సన్నాహాలు జరిగాయి. అప్పట్లో ఎంజీబిఎస్ నుంచి ఫలక్‌నూమా వరకూ 7.5 కిలోమీటర్ల మేర మెట్రోరైలు మార్గాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు జరిగాయి. కానీ కొన్ని రాజకీయ పరిణామాలు, ప్రభుత్వంపై ఒత్తిడితో ఓల్డ్ సిటీ మెట్రోకు మోక్షం లభించలేదు. రేవంత్ రెడ్డి సర్కారు అధికారం చేపట్టిన తరువాత తాజాగా ఓల్డ్‌సిటీలో మెట్రోనిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మెట్రో రూట్‌లో స్వల్ప మార్పులు చేసిన రేవంత్ రెడ్డి సర్కార్.. ఫైనల్‌గా ఎంజీబిఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకూ 7.5 కిలోమీటర్ల మార్గంలో నయా మెట్రో నిర్మాణానికి చకచక చర్యలు తీసుకుంటోంది. ఈ మార్గంలో మెట్రో నిర్మాణం వల్ల ప్రభావితమయ్యే 1100పైగా ప్రైవేటు ఆస్తులను ఇప్పటికే అధికారులు గుర్తించారు. వీటిలో 205 ఆస్తులకు నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. మెట్రో ఏర్పాటుతో భూములు, ఆస్తులు కోల్పోతున్న, నిర్మాణాలు పాక్షికంగా ధ్వంసమవుతున్న కుటుంబాలను గుర్తించి వారికి 212కోట్ల రూపాయలు చెల్లించారు. మెట్రో నిర్మాణానికి ముందు ఓల్డ్ సిటిలో రోడ్లు విస్తరించే పనిలో పడింది ప్రభుత్వం. ఇందులో భాగంగా విద్యుత్ లైన్లు, టెలిఫోన్ కేబుళ్లను తొలగించి లైన్ క్లియర్ చేస్తున్నారు. మెట్రో అధికారులతోపాటు పోలీస్, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో పనులు వేగంగా సాగుతున్నాయి. విస్తరణ పూర్తైన వెంటనే కేంద్రం అనుమతి తీసుకుని మెట్రో నిర్మాణ పనులు మరింత వేగవంతం చేస్తారు.ఓల్డ్‌సిటీలో మైనార్టీ, హిందూ మతాలు సెంటిమెంట్‌కు ముడిపడిన ప్రార్థనాస్థలాలు, ఆస్తులు కీలకంగా మారాయి. చారిత్రాత్మక కట్టడాలకు మతపరమైన స్థలాలకు ఇబ్బందిలేకుండా విస్తరణ పనులు చేయడమనేది మెట్రో? సిబ్బందికి పెను సవాలుగా మారింది.

విస్తరణలో భాగంగా అడ్డుగా ఉన్న నిర్మాణాలు తొలిగించడంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే మెట్రో సిబ్బందికి ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మెట్రో మార్గం విస్తరణలో భాగంగా 1100 ఆస్తులను తొలిగించాల్సి ఉంది. వీటిలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అధికారులకు సహకరించే వాళ్లు చాలా తక్కువ మంది ఉన్నారు. మిగతావారిని ఒప్పించి ,రోడ్ల విస్తరణ చేయడం ప్రభుత్వానికి ఎదురయ్యే మరో ఛాలెంజ్. ఇవన్నీ సమస్యాత్మక ప్రాంతాలు కావడం మరో సమస్య. అందుకే ఆచితూచి అడుగులు వేయాల్సి వస్తోంది. స్వచ్ఛంధంగా ఆస్తులను మెట్రో నిర్మాణానికి ఇచ్చేందుకు ముందుకు రావాలంటూ ప్రభుత్వం స్థానికులను కోరుతోంది. అవగాహన కల్పిస్తోంది. ఇలా భూసేకరణ సవాళ్లు అధిగమించి, మెట్రో రైలును ఓల్డ్ సిటీలో పట్టాలెక్కించడమే ఇప్పుడు అధికారుల ముందు ఉన్న బిగ్ ఛాలెంజ్. మెట్రో నిర్మాణానికి భూసేకరణ అడ్డంకులు తొలగి, సాధ్యమైనంత వేగంగా మెట్రో నిర్మాణం పూర్తైతే ఓల్డ్ సిటీ రూపురేఖలు మారిపోతాయి. ఆర్థిక అభివృద్ధితోపాటు రియల్ ఎస్టేట్ పీక్స్‌కు చేరుకుంటుంది. కొత్తగా నిర్మించబోతున్న ఎంజీబిఎస్ టూ చంద్రయాణగుట్ట మెట్రో మార్గంలో మొత్తం నాలుగు మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయబోతున్నారు. ఎంజీబీఎస్ నుంచి మొదలైన మెట్రో రైలు సాలర్జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, ఫలక్ నూమా స్టేషన్ల మీదుగా చంద్రాయణగుట్ట చేరుకుంటుంది. మెట్రో అందుబాటులోకి వస్తే ఓల్డ్ సిటీవాసులకు చుక్కలు చూపిస్తున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టినట్లే. పర్యాటకుల తాకిడి పెరిగి టూరిజం మరింతగా అభివృద్ది చెందుతుంది. కోర్టును ఆశ్రయించిన . యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ హైదరాబాద్ పాతబస్తీ మెట్రో కారిడార్ నిర్మాణంలో చారిత్రక కట్టడాలకు నష్టం కలిగించవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది.

యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం పురవాస్తు శాఖ గుర్తించిన కట్టడాలను కూల్చొద్దని ఆదేశించింది.హైదరాబాద్ పాతబస్తీ మెట్రో కారిడార్ నిర్మాణంలో పురావస్తు కట్టడాలను కూల్చడంపై దాఖలైన పిల్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. పాతబస్తీలో మెట్రో కారిడార్ ఏర్పాటులో భాగంగా పురాతన కట్టడాలను కూల్చి వేస్తున్నారంటూ యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ హైకోర్టును ఆశ్రయించింది.పురాతన కట్టడాలను కూల్చడం లేదని అదనపు అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. మెట్రో కారిడార్ నిర్మాణంలో ఆర్కియాలజీ గుర్తించిన కట్టడాల జోలికి పోవద్దని ధర్మాసనం ఆదేశించింది. మెట్రో అలైన్‌మెంట్‌లో తొలగించే కట్టడాల వివరాలతో పూర్తి అఫిడవిట్ సమర్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంపై కేసు విచారణ ఏప్రిల్ 22కు వాయిదా పడింది.హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో లైన్ నిర్మాణం కోసం కొద్ది రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఇళ్లను తొలగించే ప్రాంతంలో బాధితులకు పరిహారం చెల్లించి కట్టడాలను తొలగిస్తున్నారు. ఈ క్రమంలో చారిత్రక కట్టడాలకు నష్టం కలుగుతోందని పిల్ దాఖలైంది

## ఫెరగనున్న మద్యం ధరలు

**హైదరాబాద్ :** మందు బాబులకు తిప్పలు తప్పడం లేదు. ఇది వారికి షాకింగ్ న్యూస్ అనే చెప్పవచ్చు. త్వరలోనే మళ్లీ మద్యం ధరలు పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే బీర్ల ధరలను 15 శాతం పెంచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు లిక్కర్ ధరలు పెంచాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.ఒక చీప్ లిక్కర్ తప్ప.. రూ.500 కంటే ఎక్కువ ఉన్న మందు బాటిళ్లపై కనీసం 10 శాతం పెంచనున్నట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి ప్రతి లిక్కర్ బాటిల్‌పై కనీసం రూ. 50 పెరిగే అవకాశం ఉంది. ఎక్సైజ్ అధికారులతో, ఇతరు ముఖ్య అధికారులతో సమీక్షించిన అనంతరం ధరల పెంపుపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. త్వరలోనే.. మద్యం ధరలను పెంచి ఆ వివరాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలుస్తోంది. మద్యం ధరలు పెంచడం ద్వారా ఏడాదికి తక్కువలో తక్కువ అనుకున్నా రూ. 2000 కోట్లు అదనపు ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నట్టు తెలుస్తోంది.రెండు నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరలను పెంచిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరలను దాదాపు 15 శాతం వరకు పెంచింది. దీనివల్ల ఒక్కో బీరుపై సగటున రూ. 20 నుంచి రూ. 30 వరకు ధర పెరిగిన విషయం తెలిసిందే. ఈ ధరలకే మందు బాబులు తలలు బాదుకుంటున్నారు. తాజాగా లిక్కర్ బాటిళ్లపై కూడా మద్యం ధరలు సైతం పెరుగుతాయని వార్తలు వస్తుండటంతో మందుబాదులకు తిప్పడం తప్పడం లేదు.

## రజతోత్సవ సభకు అడ్డంకులెన్నో

**హైదరాబాద్ :** రజతోత్సవ సభ గులాబీ దళంలో గుబులు రేపుతోందట. 2001 ఏప్రిల్ 27న పురుడు పోసుకున్న నాటి తెలంగాణ రాష్ట్ర సమితే నేటి భారత రాష్ట్ర సమితి.. ఃక్షీగా అవతరించింది. తన 24 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తిచేసుకొని ఈ నెల 27న 25వ ఏట అడుగు పెడుతోంది. ఈ పాతికేళ్ల పండుగ ఉత్సవాలను 10 లక్షల మందితో బహిరంగ సభను ఘనంగా నిర్వహించి సక్సెస్ చేయాలని గులాబీ బాస్ కేసీఆర్ నిర్ణయించారు.వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బహిరంగ సభకు ప్లాన్ చేసి ఆ బాధ్యతలను హరీశ్ రావుకు అప్పగించారు కేసీఆర్. ఇంతవరకు బాగానే ఉన్నా ఇక్కడే అసలు సమస్య మొదలైందట. సభా నిర్వహణ కోసం అప్పటివరకు యాక్టివ్‌గా తిరిగిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సభ ఏర్పాట్ల విషయంలో చుట్టపు చూపుగా మారిపోయారట.ఇక సభ నిర్వహించే వరంగల్ లోనే మకాం వేస్తానని చెప్పిన హరీశ్ రావు ఇంత వరకు సభా నిర్వహణ ప్రాంతానికిగానీ, వరంగల్ నగరానికిగాని రానే రాలేదట. హరీశ్ దరావు ఒక్కసారిగా రజతోత్సవ సభా నిర్వహణ బాధ్యతల నుంచి తెరమరుగయ్యారనే చర్చ జిల్లా రాజకీయాల్లో హాట్ హాట్ గా సాగుతోంది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ కీలక నేత, ఎమ్మెల్సీ కవిత కూడా సభా నిర్వహణ విషయంలో కీలక పాత్ర పోషిస్తారని ఇంటర్నల్ సమావేశాల్లో కేసీఆర్ ఆదేశించారని గులాబీ శ్రేణుల్లో గుసగుసలు విన్పిస్తున్నా.. వాళ్లు కూడా ఇప్పటివరకు ఓరుగల్లు మొహం చూడలేదు. ఈ పరిణామం అటు గులాబీ శ్రేణుల్లోనూ, ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది.రజతోత్సవ సభా వేదిక ఎల్కతుర్తికి షిఫ్ట్ అయ్యాక ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహణ బాధ్యతల విషయంలో అనూహ్యంగా ఒక్కసారిగా తెరపైకి వచ్చారు. వీళ్లు వచ్చీ రాగానే అనుమతి విషయంలో ఆదిలోనే అడ్డంకి ఎదురైంది.దీంతో పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగి సభ అనుమతి కోసం హైకోర్టు మెట్లు ఎక్కగా? ఆ లోపే వరంగల్ కమిషనరేట్ సభకు అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయంలో కేసీఆర్ వరంగల్ నాయకులపై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారట. నాయకుల తీరు వల్ల అనుమతి కోసం హైకోర్టు మెట్లెక్కే పరిస్థితి వచ్చిందని వారిపై ఫైర్ అయ్యారట. ఇక లాభంలేదంటూ పార్టీ అధినేత కేసీఆరే ఇప్పుడు వరంగల్ సభ నిర్వహణ బాధ్యతలను స్వయంగా అంతా తానై పర్యవేక్షిస్తున్నారు.పార్టీ రజతోత్సవ సభలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటే ఆ స్థాయి ప్రాచుర్యం ఇంత వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాకపోవడంపై అధినేత కేసీఆర్ తీవ్ర అసహనంతో ఉన్నారంట. ఓరుగల్లు నేతలకు ఒకరంటే మరొకరికి పొసగక పోవడంతో తీవ్ర అసహనంతో ఉన్న కేసీఆర్.. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ ముగ్గురికి తలా ఓ రెండు నియోజకవర్గాలను మాత్రమే అప్పగించారంట. మరో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌కు మహబూబాబాద్ బాధ్యతలిచ్చారు. మొత్తం 10 లక్షల జనసమీకరణ కోసం ఇప్పటికే నియోజకవర్గాల వారీగా నేతలకు టార్గెట్లు పెట్టారు.ఏది ఏమైనా పార్టీ శ్రేణులన్నీ కలిసికట్టుగా కదిలి ఎల్కతుర్తి సభను విజయవంతం చేస్తాయా? రాష్ట్రంలో పార్టీకి ఏ మాత్రం ఆదరణ తగ్గలేదని నిరూపించాలనుకున్న కేసీఆర్ ప్లాన్ వర్కవుట్ అవుతుందా? వేచి చూడాలి..

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట** జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామంలో యాక్సిస్ ఏటీఎం వద్ద ఆటో లారీ ఢీకొన్న ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తులు రూపన పుల్లయ్య మరో వ్యక్తి శివరాత్రి వెంకటేశ్వరరావు లు తీవ్ర గాయాల పాలైన వారిని అదే సమయంలో విజయవాడ నుండి జగ్గయ్యపేట వస్తున్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య విషయం తెలుసుకుని ఘటన స్థలానికి చేరుకొని వారి ఇరువురిని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అదే సమయంలో లారీ డ్రైవర్ లారీలో ఇరుక్కొని మృతిచెందగా జెసిబి ద్వారా అతని ఎమ్మెల్యే దగ్గరుండి బయటకి తీయించి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీకి తరలించారు. తీవ్ర గాయాల పాలైన వారిని దగ్గరుండి మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జలమండలి మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్

### - మోటర్ పంపులు సీజ్

**హైదరాబాద్ :** నీటి పంపింగ్ కోసం మోటార్లను వాడుతున్న వారిపై జలమండలి అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. 'మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్' పేరుతో నగరంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపడుతున్నారు. బుధవారం 32 మోటార్లను స్వాధీనం చేసుకోగా.. 38 మందికి జరిమానా విధించారు.జలమండలి సరఫరా చేసే నీటిని అక్రమంగా మోటార్లతో తోడుతున్న వారిపై జలమండలి అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. రెండు రోజులుగా మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ పేరుతో ఎక్కడికక్కడ తనిఖీలు చేపడుతున్నారు. నగరంలోని ఓ అండ్ ఎం డివిజన్ - 6, ఎస్ఆర్ నగర్ లోని మధురానగర్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా హాస్టళ్లు, వాణిజ్య సముదాయాలు ఉన్న ప్రాంతంలో లో-ప్రెషర్ తలెత్తుతున్న ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేశారు. కొంతమంది వినియోగదారుల ఇండ్లలో అక్రమంగా మోటార్లు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ఎండీ అశోక్ రెడ్డి ఓ హాస్టల్ ప్రాంగణంలోకి వెళ్ళగా.. ఆ యజమాని తన నల్లాకు వ్యవసానికి వినియోగించే 2 హెచ్ పి మోటర్ తో నీటిని తోడడంతో యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పది ఇళ్లకు సరిపడా నీటిని ఒక్కడే వాడితే మిగతా వాళ్ళు ఏమైపోవాలని ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి తప్పు చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ఆ హాస్టల్ కు నెలవరకు నీటిని నిలిపివేసి?. ట్యాంకర్ సైతం బుక్ చెయ్యకుండా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అధికారులను ఆదేశించారుఇదే ప్రాంతంలో మరో భవనానికి సైతం వ్యవసాయ మోటార్ వాడుతూ పట్టుపడగా కనెక్షన్ తొలగించారు. నెల వరకు ట్యాంకర్ కూడా సరఫరా నిలిపివేయమని ఎండీ అధికారులకు సూచించారు. ఈ డ్రైవ్ ను ఎస్ ఆర్ నగర్ ప్రాంతంలో వారం పాటు కొనసాగించాలన్నారు.ప్రతిరోజూ వాటర్ సప్లై సమయంలో తనిఖీ చేసి మోటార్లు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ డ్రైవ్ మరో 60 రోజుల వరకు నగరం అంతా కొనసాగుతుందని?.. మోటార్లు బిగించి పట్టుబడితే మోటార్లు సీజ్ చేస్తారని స్పష్టం చేశారు. రెండోసారి కొనసాగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కాబట్టి వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దని ఈ సందర్భంగా ఎండీ హెచ్చరించారు.ఈ మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ లో జలమండలి ప్రధానంగా రెండు అంశాలపై దృష్టి సారించింది. హైదరాబాద్ నగరంలో లో ప్రెజర్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో నీటి వృథాను అరికట్టాలని నిర్ణయించింది. ఆయా ప్రాంతాలలో జలమండలి ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి ఉద్యోగి వరకు పర్యటిస్తున్నారు. జలమండలి చర్యలపై లో ప్రెజర్ ఏరియా వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మామిడిని దెబ్బతీసిన అకాల వర్షాలు



**వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా మామిడి రైతులను అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. వీచిన ఈదురుగాలులకు ఉమ్మడి జిల్లాలోని చాలా చోట్ల మామిడి కాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందల ఎకరాల్లో మామిడి కాయలు నేలరాలగా.. అధికారులు పంట నష్టంపై వివరాలు సేకరించే పనిలో పడ్డారుమామిడి తోటలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 34 వేల ఎకరాల్లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇందులో అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలోనే ఎక్కువ శాతం మామిడి తోటలు ఉన్నాయి. ఈ జిల్లాలో మొత్తంగా 14,560 ఎకరాల మేర మామిడి తోటలు ఉండగా, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో 9,600, జనగామ జిల్లాలో 6,700, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1,500, ములుగు జిల్లాలో 750 ఎకరాల పైగా మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి.

ఏటా పూత పూసింది మొదలు.. కాయలు కోతకు వచ్చే వరకు మామిడి రైతులు పెట్టుబడి రూపంలో రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. అయినా వాతావరణ పరిస్థితులు అనుకూలించక పూత రాలడం, అకాల వర్షాలు, వడగండ్ల వానలు దిగుబడిని చాలావరకు దెబ్బ తీస్తున్నాయి. ఫలితంగా ఏటా మామిడి రైతులకు నష్టాలే మిగులుతుండగా, ఈసారి కూడా పరిస్థితి అలాగే ఉందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారుఇప్పటికే మామిడి పంట్ల సీజన్ నడుస్తుండటంతో చాలా చోట్లా కాయలు కోతకు వచ్చాయి. ఈ క్రమంలోనే నాలుగైదు రోజుల కిందట ఉమ్మడి జిల్లాలోని మహబూబాబాద్, జనగామ, వరంగల్ జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో ప్రధానంగా కోతకు వచ్చిన మామిడి కాయలు రాలాయి. ఇదిలాఉంటే మంగళవారం అర్ధరాత్రి కురిసిన ఈదురుగాలుల వానకు నష్టం మరింత ఎక్కువైంది. ప్రధానంగా మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలతో పాటు హనుమకొండ జిల్లాలోని పరకాల, నడికూడ, శాయంపేట మండలాల్లో కురిసిన వర్షానికి చాలాచోట్ల మామిడి పంటలు దెబ్బతిన్నాయి. చెట్లకు ఉన్న కాయలన్నీ నేలరాలడంతో అన్నదాతల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి వీచిన ఈదురు గాలులు, భారీ వర్షాలకు చాలా చోట్లా పంటలు దెబ్బతిన్నాయి. పరకాల, శాయంపేట, ఆత్మకూరు, నడికూడ మండలాల్లో నష్ట తీవ్రత ఎక్కువగా ఉంది. చాలా చోట్లా కోతకు వచ్చిన వరి నేలవాలగా, కల్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. ఇక మొక్కజొన్న కూడా నేలవాలగా, మామిడి తోటల్లో చాలావరకు కాత నేలరాలి తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కాగా పంట నష్టంపై నివేదిక తయారు చేసేందుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ఫీల్డ్ విజిట్ చేస్తున్నారు. ఎక్కడెక్కడ.. ఏఏ పంటలు.. ఎంత మేర దెబ్బతిన్నాయో రిపోర్ట్ తయారు చేస్తున్నారు. నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని ఆఫీసర్లు చెబుతుండగా, నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

SHARP న్యూస్
జాతీయ తెలుగు దినపత్రిక
శనివారం, ఏప్రిల్ 19, 2025

# సింగరేణి కొత్త చరిత్ర

**హైదరాబాద్ :** ఒడిశాలో సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభమైంది. 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోకి సింగరేణి సంస్థ అడుగుపెట్టింది. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై బొగ్గు గనులు నిర్వహిస్తున్న సింగరేణి ఇప్పుడు నైనీ బొగ్గు బ్లాక్ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి అడుగుపెట్ట?నట్లు అయింది. ఇదోక ఒక చరిత్రాత్మక ఘట్టంగా అధికారులు పేర్కొన్నారు.2016 మే నెలలో ఈ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సింగరేణికి కేటాయించింది. అన్ని రకాల అనుమతులు సాధించినప్పటికీ? తవ్వకం ప్రారంభించడానికి తొమ్మిదేళ్ళ సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చింది. ఇటీవలే కాలంలో ప్రభుత్వం ఈ తవ్వకాల విషయంలో మరింత దృష్టి పెట్టడంతో లైన్ క్లియర్ అయిపోయింది.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అధికారులు ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకంగా పర్యటించి.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, సంబంధిత అధికారులతోనూ సంప్రదింపులు జరిపారు. గని ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల సింగరేణికి అతిపెద్ద బొగ్గు బ్లాక్ లభించింది. తద్వారా వార్షిక అధికోత్పత్తి సాధనకు మార్గం సుగమమై సంస్థ ఆర్థిక పటిష్టతకు దోహదపడనుంది.సింగరేణి సంస్థ చరిత్రలో మొదటిసారి బయటి రాష్ట్రంలో బొగ్గు తవ్వకాలు ప్రారంభించడం అభినందనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దాదాపు 136 ఏళ్లుగా తవ్వకాలు సాగిస్తూ రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న తెలంగాణ సింగరేణి? రాష్ట్రం బయట ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాకులో తవ్వకాలు ప్రారంభించి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేసిందని పేర్కొన్నారు.సింగరేణి కోసం ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవ వల్లే తొలిసారి దేశంలోని ఇతర రాష్ట్రంలోనూ బొగ్గు గనిని ప్రారంభించడం సాధ్యమైందని వ్యాఖ్యానించారు. ఇది మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఒడిశాలోని అంగుల్ జిల్లాలోని నైనీ గని ప్రారంభించడం ద్వారా సింగరేణి కొత్త శకానికి నాంది పలికిందని ముఖ్యమంత్రి ఒక సందేశంలో పేర్కొన్నారు.నైనీ బొగ్గు గనులకు అన్ని అనుమతులు సాధించి అందులో తవ్వకాలు ప్రారంభించిన చారిత్రక ఘట్టం సాకారం కావడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణకు మణిమకుటంగా, వేలాది కార్మిక కుటుంబాలకు జీవనాధానంగా నిలుస్తున్న సింగరేణి సంస్థ అభివృద్ధికి? విస్తరణకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి? సింగరేణి సంస్థకు అభినందనలు తెలియజేశారు.

# ఉప ఎన్నికల బరిలో కవిత

**కరీంనగర్ :** పార్టీ మారితే పవర్ వస్తుందనుకున్న ఎమ్మెల్యేలను అనర్హత వేటు టెన్షన్ వెంటాడుతోంది. వేటు పడితే మాత్రం ఉప ఎన్నిక జరగడం ఖాయం. అయితే ఓ నియోజకవర్గంలో బై ఎలక్షన్ వస్తే మాత్రం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రంగంలోకి దిగబోతున్నారనే చర్చ ఇప్పుడు జోరందుకుంది. పార్టీ క్యాడర్ సైతం కవిత పోటీ చేయాలని డిమాండ్ చేస్తోందట.అదే జరిగితే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కంటే..వారిద్దరి మధ్య జరిగే బై ఎలక్షన్ పోరు తెలంగాణ రాజకీయాలను మరింత హీటెక్కించడం ఖాయంగా కన్పిస్తోంది. ఇంతకీ అనర్హత వేటు లిస్టులో ఉన్న ఆ ఎమ్మెల్యే ఎవరు? ఎమ్మెల్సీ కవిత పోటీ చేస్తే సిట్టింగ్ సీటు దక్కుతుందా? ఇంతకీ కవిత పోటీకి దిగాలని కోరుతున్న ఆ నేత ఎవరు? వాచ్ దిస్ స్టోరీ.కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఇప్పుడు బై ఎలక్షన్ టెన్షన్ పట్టుకుంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కండువాను మార్చేశారు. బీఆర్ఎస్ పార్టీకే కాదు..ఎమ్మెల్సీ కవితకు వీర విధేయుడిగా ఉన్న సంజయ్ కుమార్ పార్టీ మారుతాడని ఎవరూ ఊహించ లేదు. ఐతే ఎమ్మెల్యేల పార్టీ మార్పును సవాల్‌గా తీసుకున్న బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో కేసు వేసింది. దీనిపై ప్రస్తుతం సుప్రీం ధర్మాసనం విచారిస్తోంది.దీంతో సంజయ్‌కు బై ఎలక్షన్ టెన్షన్ పట్టుకుందట. ఎందుకంటే ఓ వైపు బీఆర్ఎస్ నుంచి విమర్శలు రోజురోజుకి తీవ్రతరం అవుతుంటే.. మరో వైపు కాంగ్రెస్ నాయకులు సంజయ్ రాకను ఇప్పటికీ బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు..అంతేకాదు జగిత్యాలలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి సంజయ్‌కి అస్సలు పొసగడంలేదనేది బహిరంగరహస్యం.

అధిష్టానం ఇద్దరి మధ్య రాజీకుదర్చాలని ప్రయత్నించినా జీవన్ రెడ్డి మాత్రం వెనక్కి తగ్గడంలేదటఇలాంటి పరిస్థితుల్లో జగిత్యాలలో ఉప ఎన్నిక వస్తే పరిస్థితి ఏంటనే టెన్షన్‌లో సంజయ్ ఉన్నారని లోకల్ టాక్. 2014 ఎన్నికల్లో జగిత్యాలలో బీఆర్ఎస్ తరపున పోటీచేసిన సంజయ్..కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత 2018 ఎన్నికల్లో గెలిచారు. అయితే సంజయ్ గెలుపు కోసం కవిత అంత కష్టపడినా చివరకు సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. దీంతో పార్టీ మారిన సంజయ్ ని ఓడించి రివేంజ్ తీసుకోవాలనుని కవిత భావిస్తున్నట్లు లోకల్ టాక్.సుప్రీంకోర్టు తీర్పుతో ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే..జగిత్యాల నియోజకవర్గంలో తాను పాదయాత్ర చేసి కవితను గెలిపించుకుంటామని ఎమ్మెల్సీ రమణ చేసిన వాఖ్యలు ఇప్పుడు చర్చనీయంశంగా మారాయి. ఇప్పటికిప్పుడు ఉప ఎన్నిక వస్తే..జగిత్యాలలో కవిత, సంజయ్ ప్రత్యర్థులుగా నిలబడతారనే టాక్ విన్పిస్తోంది.అయితే సంజయ్ రాకను వ్యతిరేకించిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి?బై ఎలక్షన్లో సంజయ్ కి సపోర్ట్ చేస్తారా? లేదా అనేది ఆసక్తికరంగా మారనుంది. జీవన్ రెడ్డి గురించి తెలిసిన వారు మాత్రం ఖచ్చితంగా సపోర్ట్ చేయరంటూ ఓపెన్ గానే చెప్తేస్తున్నారంట. ఒకవేళ ఉప ఎన్నికల్లో జీవన్ రెడ్డి తనకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తే మాత్రం సంజయ్ పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా మారే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారినా.. కవిత అనుచరులు, పార్టీ క్యాడర్ మాత్రం అలానే ఉన్నారు. జగిత్యాల అభ్యర్థిగా కవిత రంగంలోకి దిగితే వార్ వన్ సైడే అంటోంది గులాబీ దళం. నాడు సంజయ్ గెలుపు కోసముమ్మర ప్రచారం చేసిన కవిత? ఇప్పుడు తన గెలుపు కోసం ఏ రేంజ్ లో ప్రచారం చేస్తారో ఊహించుకోండి అంటున్నాయట పార్టీ శ్రేణులు. ఒకవేళ బై ఎలక్షన్స్ వస్తే జగిత్యాల జగడం రసవత్తరంగా మారనుంది

## భారీగా పెరుగుతున్న

# కాస్ట్ ఆఫ్ లివింగ్

**హైదరాబాద్ :** ప్రాథమిక విద్య పూర్తి అయిన తర్వాత ఉన్నత విద్యా కోసం చాలామంది విద్యార్థులు పట్టణాలకు లేదా నగరాలకు వెళుతూ ఉంటారు. పట్టణాల్లో చదువు పూర్తి చేసుకున్న వారు ఉపాధి కోసం నగరాలకు వెళుతూ ఉంటారు. తెలంగాణలో ఏ మూలనో ఉన్న వారు సైతం హైదరాబాదులో జీవించాలని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు. ఎందుకంటే హైదరాబాదులో ఏదో ఒక పని చేసుకుంటూ ఉపాధి పొందవచ్చని.. అలాగే డబ్బు బాగా సంపాదించవచ్చని అనుకుంటారు. అయితే ప్రస్తుత కాలంలో జీతాలతో పాటు.. ఖర్చులు కూడా బాగానే పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటి అద్దె విషయంలో తడిసి మోపెడ అవుతుందని ఇక్కడకి వలస వచ్చిన వారు చెబుతున్నారు. వచ్చే జీవితంలో సగం వరకు ఇంటి అద్దె చెల్లించడానికి సరిపోతుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రస్తుతం అద్దె రేట్లు హైదరాబాదులో ఎలా ఉన్నాయో చూద్దాం..ఇటీవల ఇన్ఫో మెన్స్ ఆన్లైన్ మీడియా స్టార్ టాప్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్ ఓ సర్వే నిర్వహించింది. హైదరాబాదులో లివింగ్ కాస్ట్ ఎలా ఉంది? అనే దానిపై రీసెర్చ్ చేసి వివరాలను బయటపెట్టింది. ఈ పరిశోధనలో భాగంగా మొత్తం దేశవ్యాప్తంగా 10 ప్రధాన నగరాలను ఎంచుకుంది. ఇందులో ముంబై రూము 35, 887 తో మొదటి స్థానంలో ఉండగా.. జైపూర్ 27,813 తో చివరి స్థానంలో నిలిచింది. హైదరాబాదు ఆరవ స్థానంలో నిలిచింది

హైదరాబాదులో జీవించాలంటే నెలకు కనీసం 30 నుంచి 50 వేల వరకు ఖర్చు అవుతుందని ఈ సంస్థ తెలిపింది. ఇందులో ప్రధానంగా అద్దె ఇంటికి రూ.8, 000 చెల్లించాల్సిందే. ఇది కూడా సింగిల్ రూమ్ మాత్రమే. కాస్త ఫ్లెక్సిబుల్ రూమ్ కావాలంటే కనీసం రూపం 15 వేల వరకు అవుతుంది. ఇక కిరాణా ఖర్చులు, రవాణా ఖర్చులు, నిత్యవసరాలు, అదనపు ఖర్చులు కలిపి మొత్తం 31,000 అవుతుందని ఈ సంస్థ తెలిపింది. ఇక పిల్లల స్కూల్ ఫీజులు తోపాటు వైద్య ఖర్చులు అదనంగా భరించాల్సి వస్తుంది. ప్రస్తుతం సామాన్యులు వీటితోనే సతమతమవుతున్నారు. సినిమా లేదా ఇతర వ్యసనాలు ఉంటే మాత్రం ఈ ఖర్చుల్లో కొన్ని మాయం అవుతుంటాయి. ఎందుకంటే ఫ్యామిలీతో కలిసి సినిమాకు వెళ్లాలంటే కనీసం రూ.1500 వరకు అవుతుంది. సామాన్యులు నెలకు ఒక్కసారి సినిమాకు వెళ్లిన కనీసం రూ.2,000 వరకు చెల్లించాల్సిందే.

ఇక పార్కులు లేదా ఫంక్షన్ల లాంటి కార్యక్రమాలకు మరింత ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అయితే కొందరు వచ్చిన ఆదాయం సరిపోకపోవడంతో అదనంగా అప్పులు చేయాల్సి వస్తుంది. ఇలా బ్యాంకు నుంచి కూడా రుణాలు తీసుకొని జీవితాన్ని గడుపుతున్నారు. అయితే మిగతా ప్రదేశాల్లో కంటే హైదరాబాదులో అన్ని ధరలు పెరిగిపోయాయి. దీంతో సగటు మానవుడు ఇక్కడ జీవించాలంటే కనీసం రూ. 50వేల ఆదాయం వస్తూ ఉండాలి. కానీ చాలామందికి ఆ పరిస్థితి లేదు. ఒకవేళ అంత జీతం వచ్చినా అదనపు అనారోగ్యాలు వచ్చే అవకాశాలు ఉంటున్నాయి. అయితే ఖర్చులను తగ్గించుకొని ప్రయత్నం చేస్తేనే ఆదాయం సరిపోయే అవకాశం ఉంటుందని కొందరు నిపుణులు తెలుపుతున్నారు.

# యం ఎస్ యం ఈ పార్కుల పురోగతిని సమీక్షించిన మంత్రి కొండపల్లి

- 175 నియోజకవర్గాలలో పార్కుల అభివృద్ధి వేగంగా జరగాలి.
- పార్కుల ప్రగతిపై ప్రతి మంగళవారం సమీక్షిస్తానన్న మంత్రి.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిపాదిత 175 యం ఎస్ యం ఈ పార్కుల పురోగతిని సూక్ష్మ, చిన్న,మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమీక్షించారు. ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ మరియు సంబంధిత శాఖ లోని కీలక అధికారులతో ఈ సమీక్ష జరిగింది. ఈ పార్కులకు అవసరమైన భూమిని గుర్తించడం నుండి మౌలిక సదుపాయాలను అందించడం వరకు, పార్కుల వారీగా పురోగతిని సిద్ధం చేయడానికి మంత్రి అధికారులకు అవసరమైన మార్గనిర్దేశం చేశారు. యం ఎస్ యం ఈ పార్కుల త్వరితగతిన సిద్ధం చేసేందుకు తగిన శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. ప్రతి మంగళవారం యం ఎస్ యం ఈ పార్కుల అభివృద్ధి, వాటి స్థితిగతులపై సమీక్షిస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలియజేశారు.

# పిఠాపురంలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

పిఠాపురం పిఠాపురం నియోజకవర్గంలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారంనాడు క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని క్రైస్తవ దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ వేడుకలు సందర్భంగా గొల్లప్రోలు పట్టణంలోని ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు హాజరై సిలువపై యేసు పలికిన ఏడు మాటలు ధ్యానించి ఏసు క్రీస్తు త్యాగాలను స్మరించుకున్నారు.

## అర్ధరాత్రి వేళలో నంద్యాల టౌన్‌లో

# ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా ఎస్పీ

- నంద్యాల పట్టణంలో నైట్ బీట్ లను,పోలీసు వారి పనితీరును పరిశీలన



నంద్యాల నేర నివారణ శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా రాత్రి గస్తీ విధులలో భాగంగా పోలీసులు నిర్వహిస్తున్న పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా నైట్ బీట్ సిబ్బందికి మరియు చెకింగ్ అధికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. రాత్రి గస్తీలలో సిబ్బంది వారి స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితులపై కదలికలపై నిఘా ఉంచాలి. పోలీసు అధికారులు స్టేషన్ పరిధిలోని నేరచరిత్ర గలవారిపై, అనుమానితుల వివరాలు వారి అడ్రస్ ఫోన్ నంబర్స్ తో సహ బీట్ బుక్ లలో పొందుపరచాలని సూచించారు. నైట్ బీట్ సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా టార్చిలైట్ మరియు లాఠీని కల్గిఉండాలని తెలియజేశారు. ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారనే భద్రత భావాన్ని ప్రజల్లో పెంపోదించేందుకు కృషి చెయ్యాలని,రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై ప్రత్యక దృషి ఉంచి వారి వేలిముద్రలు తనిఖీ చెయ్యలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చర్యలు తీసుకోవని,రాత్రి వేళల్లో తిరిగే అనుమానస్పద వ్యక్తులను విచారిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలి. పట్టణ మరియు గ్రామ శివారు ప్రాంతాలలో గస్తీ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ,అసాంఘిక కార్యకలపాలను అడ్డుకట్టవేసేందుకు చర్యలు చేపట్టారు. విశ్రాంతి లేకుండా డ్రైవర్లు వాహానాలు నడుపుతుండడంతో నిద్రమత్తులో అధిక ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు.కావున తెల్లవారుజామున ( 3 నుండి 5 గంటల మధ్య) జిల్లా సరిహద్దుల నుండి జిల్లాలోకి ప్రవేశించే హెవీ వెహికల్ డ్రైవర్లకు "స్టాప్ అండ్ వాష్" (వాహనాలు ఆపి డ్రైవర్లు నీటితో ముఖం కడుక్కునే) కార్యక్రమాన్ని కొనసాగించాలి. జిల్లాలోని రద్దీ , ప్రధానమైన , ముఖ్యమైన, సమస్యాత్మకమైన నేరాలు జరుగే ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి గట్టి నిఘాను ఏర్పాటు చెయ్యాలని అన్నారు.

# బహదూర్ పల్లిలో తాగుబోతుల హల్ చల్

మేడ్చల్ దుండిగల్ పోలీసు పరిధిలోని బహదూర్ పల్లిలో తాగుబోతులు హల్ చల్ చేసారు.శుక్రవారం తెల్లవారు జామున 5 గంటలకు అయోధ్య విల్లాల్లోకి చొరబడి కారు అద్దాలు ధ్వంసం చేసారు. అడ్డు వచ్చిన మహిళలను,స్థానికుల పై బూతు పురాణం లంకించుకున్నారు. అడ్డుకున్న సెక్యూరిటీ గార్డు ను చితకబాది,ఇష్టాను సారంగా పిడి గుద్దులు గుద్ది కాళ్లతో తన్ని పరారైయారు. సూరారం కాలనీకి చెందిన మన్నే బాలేష్, వారాల నర్సింహ వారసులు అజయ్, నితిన్, లాలూ, తిరుమలేష్ గా గుర్తించారు. సీసీ పుటేజీ ని దుండిగల్ పోలీస్ లు పరిశీలించారు. ఘటనతో మహిళలు, కాలనీ వాసులు భయాందోళనలో వున్నారు. డ్రగ్స్ తీసుకొని హల్చేల్ చేసినట్లు బాధితులు ఆరోపించారు. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ స్థానికులు డిమాండ్ చేసారు. సెక్యూరిటీ గార్డుపై కాళ్లతో తన్ని ఇష్టానుసారంగా పిడిగుద్దులు గుద్దడంతో నేపాల్ కు చెందిన సెక్యూరిటీ గార్డెన్ అసోసియేషన్ సభ్యులు నిరసన వ్యక్తం చేసారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# ప్రారంభించిన ఎమ్మెల్యే

**మానకొండూర్** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట ,కొత్తపల్లి ,నుస్తులాపూర్ ,మక్తపల్లి ,బాలయ్య పల్లి ,నల్లగొండ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. గ్రేడ్ ఏ రకానికి రూ. 2320, సాధారణ రకం 2300 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. కొనుగోలు సెంటర్కు ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించి తీసుకురావాలని సూచించారు.

## వైద్యులు లేని కార్డియాక్ కేర్ పసెంటర్‌పై

# అధికారులు దాడి..సీజ్

**సూర్యాపేట** సూర్యాపేటలో నిబంధనలు బేఖాతర్ చేస్తూ అక్రమంగా నిర్వహిస్తున్న శరత్ కార్డియాక్ కేర్ ఆసుపత్రి పై . తెలంగాణ వైద్య మండలి సభ్యులు దాడులు చేపట్టారు. తనిఖీల్లో క్వాలిఫైడ్ డాక్టర్ పేరిట అనుమతి తీసుకుని టెక్నీషియన్ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నట్లు గుర్తించారు. ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు సూచించడంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కోటాచలం సదరు ఆసుపత్రిని సీజ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో అక్రమంగా నిర్వహిస్తున్న శరత్ కార్డియాక్ కేర్ సెంటర్ పై ఫిర్యాదులు రావడంతో తనిఖీలు చేపట్టగా విస్తుపోయే అంశాలు గుర్తించారు. ఆసుపత్రిలో గుండె సంబంధిత వైద్యం అందిస్తామని డాక్టర్.శిరీష పేరిట అనుమతి తీసుకుని, అసలు డాక్టరే లేకుండా ఆసుపత్రి టెక్నీషియన్ వైద్యం అందిస్తున్నట్లు గుర్తించారు. గుండె వైద్యం అందించాలంటే కార్డియాలజి డాక్టర్ అవసరముండగా కేవలం ఎంబిబిఎస్ డాక్టర్ పేరు పెట్టి.. అసలు డాక్టరే లేకుండా ఆసుపత్రిని నడుపుతుండటంతో.. స్థానిక ఐఎంఏ డాక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారుల చేత క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ఉల్లంఘించినందుకు ఆసుపత్రిని సీజ్ చేయించారు. అనధికారికంగా ఆసుపత్రులు నడిపితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# కరీంనగర్ జిల్లాలో రెచ్చిపోతున్న కోతులు

- మంకమ్మతోటలో వృద్ధురాలిపై దాడి చేసి కోతులు
- కోతుల బెడదతో ఆందోళన చెందుతున్న ప్రజలు

**కరీంనగర్** కరీంనగర్ జిల్లాలో కోతులు రెచ్చిపోతున్నాయి. జనంపై దాడి చేస్తున్నాయి. ఇక్కడ అక్కడ అనే తేడా లేదు, ఎక్కడ చూసినా కోతుల బెడదతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కరీంనగర్ లోని మంకమ్మతోటలో వృద్ధురాలుపై కోతులు దాడి చేశాయి. ఇంటిముందు నిల్చున్న వృద్ధురాలు ఆగమ్మ కొంగుపట్టి ఓ కోతి లాగగా మరో కోతి ఆమెపై దూకి కింద పడేశాయి. పదుల సంఖ్యలో కోతులు ఎగబడ్డాయి. వెంటనే స్థానికులు కర్రలు పట్టుకొని అరుస్తు బెదిరించడంతో కోతులు ఆమెను వదిలిపెట్టాయి. లేకుంటే వృద్ధురాలి ప్రాణం తీసేవి. అటు సైదాపూర్ మండలం కేంద్రంలోని వెంకేపల్లి లో వానర సైన్యం దండు కట్టి ఘర్షణ పడ్డాయి. రెండు గ్రూపులుగా విడిపోయిన కోతులు పరస్పరం ఘర్షణ పడి గ్రామస్తులను భయాందోళనకు గురిచేశాయి. దారిలోనే కిష్కింధకాండల వానర సైన్యం ఘర్షణ పడడంతో దాదాపు రెండు గంటల పాటు రాకపోక నిలిచిపోయాయి. కోతుల బెడదతో వేగలేక పోతున్నామని, అధికారులు కోతులు నివారించే చర్యలు చేపట్టాలని జనం కోరుతున్నారు.

# ఎస్సీ హాస్టల్ విద్యార్థుల అందోలన

**కల్వకుర్తి** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మోడల్ కాలేజ్ ఎస్సీ హాస్టల్ లో విద్యార్థుల నిరసనకు దిగారు, మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని హాస్టల్ విద్యార్థులు హాస్టల్ ముందు ఆందోళన చేపట్టారు. హాస్టల్ లో పనిచేస్తున్న వర్కర్ శ్రీశైలం విద్యార్థుల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతాడని శ్రీశైలం ను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థులు ధర్నాకు దిగారు. హాస్టల్ వార్డెన్ కూడా సమయపాలన పాటించకపోవడంతో వర్కర్ల పనితీరు ఘోరంగా మారిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి మెనూ ప్రకారం భోజనం అందేటట్లు చూడాలని విద్యార్థులు కోరారు.

# అందుబాటులోకి తార్నాక జంక్షన్

**తార్నాక** గత 8 సంవత్సరాలుగా మూసి ఉన్న తార్నాక జంక్షన్ మళ్లీ వాహనదారులకు అందుబాటులోకి వచ్చింది.తార్నాక జంక్షన్ సిగ్నల్ ను ట్రాఫిక్ సిటీ పోలీసులు రీ ఓపెన్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి లాలాపేట్ వైపు వాహనాలు నేరుగా రాకపోకలు సాగించేందుకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఏప్రిల్ 18 (నేటి) నుంచి మే 2 వరకు ట్రయల్ రన్ ను నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు నిర్వహించనున్నారు....

## ఆర్ ఎస్ బ్రదర్స్ షో రూమ్‌ను

# ప్రారంభించిన ఎంపి, ఎమ్మెల్యే

**విజయవాడ** విజయవాడ బీసెంట్ రోడ్ లో నూతనం గా ఏర్పాటు చేసిన ఆర్. ఎస్ బ్రదర్స్ షో రూమ్ ప్రారంభోత్సవం జరిగింది. ×ఆర్. ఎస్ బ్రదర్స్ షో రూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసారు. ఎంపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యాపారస్తులకు అండగా ఉంటుంది వ్యాపారాలు బాగా జరిగితే ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. ×ఆర్. ఎస్ బ్రదర్స్ షో రూమ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## పశ్చిమ బెంగాల్‌లో హిదువులపై

# దాడులు అమానుషం

- బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్

**హైదరాబాద్** పశ్చిమ బెంగాల్ లో హిందువుల పై దాడులు అమానుషమని, కావాలనే కొందరు ముష్కర మూకలు నిరసన పేరుతో హిదువుల పై దాడులు చేసి చంపడం సరైనది కాదని నిరంజన్ యాదవ్, సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రెడ్డిలు అన్నారు. శుక్రవారం సైదాబాద్ ప్రధాన రహదారి పై బిజెపి ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేపట్టారు. వందలాది మంది కార్యకర్తలు వచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నీ మమత బెనర్జీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం నిరంజన్ యాదవ్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి వెంటనే రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండ్ చేశారు. దాడుల వెనుక ఉన్న ఉగ్రవాదుల హస్తం బయట పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుభాష్ చందర్ జీ , సహదేవ్ యాదవ్,శ్రీకాంత్ రెడ్డి,వీరెందర్ యాదవ్,కొత్త కాపు రవీందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, దశరథ లక్ష్మి, రమణ సింగ్,నవీన్, దినేష్ గోలికర్, ఆశిష్ గోలికర్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు..

# ఒకే రోజు రెండు చోట్ల గంజాయి స్వాధీనం



**సికింద్రాబాద్ :** ఒకే రోజు రెండు చోట్ల బారీ స్థాయిలో గంజాయి ని స్వాధీనం చేసుకోవడంతో పాటు ఒక అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్ ను రైల్వే పోలీసులు రిమాండ్ కు తరలించారు. టీజీఏఎన్బీ అధికారులు, ఆర్పీ ఎఫ్ పోలీసులతో కలసి సంయుక్తంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో తనికీలు చేసి అనుమాన స్పదంగా ఉన్న ఒరిస్సాకు చెందిన సమీర్ బిషోయి అదుపులోకి తీసుకొని అతడి నుండి 6.15లక్షల విలువైన 12.3కిలోల గంజయిని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు సికింద్రాబాద్ జీఆర్పీ డీఎస్పీ ఎస్ ఎన్ జావేద్ తెలిపారు. ఒడిస్సా నుండి మహారాష్ట్ర లోని దాదర్ కు తరలిస్తున్నట్లు తేలిందని, ప్రధాన నిందితుడు మున్నా నాయక్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. మరొక్క కేసులో జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా లింగంపల్లి రైల్వే స్టేషన్ లో కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైల్ లో తనికీలు చేయగా జనరల్ కోచ్ లో ఎరుపు రంగు బ్యాగ్ అనుమానాస్పద స్థితిలో కనిపించిందని హైదరాబాద్ జీఆర్పీ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బ్యాగ్ కి సంబంధించిన వ్యక్తి కోసం ఎవరు కనిపించలేదు. మధ్యవర్తుల సమక్షంలో వీడియో చిత్రీకరణతో ఒపెన్ చేసి చూడగా అందులో 13ప్యాకెట్ల గంజాయి లభించింది. 12కిలోల గంజాయి దీని విలువ సుమారు 6లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.ఒకే రోజు 12లక్షల విలువైన 24కిలోల గంజాయి స్వాదీనం చేసుకున్నారు రైల్వే పోలీసులు.

# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

**చాగలమర్రి** చాగలమర్రి మండలం శెట్టివీడు గ్రామం పరిసరాల్లో అహోబిలం రహదారి నందు అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా గురువారం నాడు గణపతి పూజ కలశపూజ నవగ్రహ పూజ నిర్వహించి అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని జలాధివాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం రిటైర్డ్ ఎస్సై నరసయ్య గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారునిర్వహించారు. వేద పండితులు నరసింహ ప్రసాద్ శాస్త్రి హిందూ సంప్రదాయ పద్ధతిలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 18 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు విగ్రహ ప్రతిష్ట, అన్నదాన కార్యక్రమం, కోలాటం వంటి సాంస్కృతి కార్యక్రమాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సల్లా నాగరాజు కొండారెడ్డి సురేంద్ర శంకరాచారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఓటీటీలోకి 'ఎల్ 2: ఎంపురాన్'..
## – స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!

మలయాళం నుంచి వచ్చి బాక్సాఫీస్ వద్ద రికార్డులు సాధించిన మోహన్ లాల్ 'ఎల్ 2: ఎంపురాన్' మూవీ ఓటీటీలో అలరించేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలో మలయాళీ సూపర్ స్టార్, నటుడు మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటించగా.. మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. మంజు వారియర్ టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఒకవైపు పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతునే మరోవైపు వివాదాల్లో చిక్కుకుంది. రీసెంట్‌గా ఈ చిత్రం రూ.250 కోట్లకు పైగా వసూళ్లను కూడా రాబట్టింది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది.ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ నెల 24 నుంచి తెలుగు, మలయాళం, కన్నడ, తమిళ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.



### ఉత్తరాఖండ్‌లో నా పేరుతో గుడి ఉంది : ఊర్వశీ రౌతేలా

బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా మరోసారి తన వ్యాఖ్యలతో ఆన్‌లైన్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల 'డాకు మహారాజ్' సినిమాతో నవ్వులపాలైన ఈ నటి, ఇప్పుడు నమ్మశక్యం కాని మరో వాదనను తెరపైకి తెచ్చింది. సన్నీ డియోల్, రణదీప్ హుడా నటించిన 'జాట్' సినిమాలో ఒక ఐటమ్ సాంగ్ చేసిన ఊర్వశి, తాజాగా తన పేరుతో ఉత్తరాఖండ్‌లో ఒక గుడి ఉందని, ఇప్పుడు దక్షిణ భారతదేశంలో కూడా తన పేరుతో ఒక గుడిని నిర్మించాలని కోరుకుంటున్నట్లు చెప్పింది. ఉత్తరాఖండ్‌లో నా పేరుతో టెంపుల్ ఉంది. మీరు బద్రీనాథ్ టెంపుల్‌కి వెళ్లినప్పుడు, సరిగ్గా దాని పక్కనే అది మీకు కనిపిస్తుంది. ప్రజలు ఆ గుడిలో ప్రార్ధనలు చేస్తారని, ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులు కూడా తనను ప్రార్థిస్తారని అలాగే తన ఫోటోలకు పూలమాలలు వేసి 'దండమమాయి' అని కోలుస్తారని ఊర్వశి చెప్పింది. నా కోరిక ఏమిటంటే.. గత ఒకటిన్నర సంవత్సరాల వ్యవధిలో మెగాస్టార్ చిరంజీవితో పాటు పవన్ కళ్యాణ్, బాలకృష్ణలతో కలిసి నటించాను. వారికి దక్షిణాదిలో గుళ్లు ఉన్నట్లే.. నా అభిమానుల కోసం కూడా దక్షిణ భారతంలో గుడి ఉండాలని నా కోరిక అని ఊర్వశి చెప్పుకోచ్చింది.

# ఇది నాకు కఠినమైన సమయం

గత ఏడాది 'సూక్ష్మదర్శిని' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించారు మలయాళ నటి నజ్రియా. రీసెంట్‌గా ప్రకటించిన కేరళ రాష్ట్ర ప్రభుత్వ చలనచిత్ర అవార్డులలో ఆ సినిమాకు గాను ఉత్తమనటిగా అవార్డును కూడా గెలుచుకున్నారామె. 'సూక్ష్మదర్శని' తర్వాత నజ్రియా సినిమాలకూ, మీడియాకూ, చివరకు ఫోన్‌కి కూడా దూరంగా ఉన్నారు. దీంతో ఆమెపై మీడియాలో రకరకాల కామెంట్లు వస్తున్నాయి. తన భర్త ఫహాద్ ఫాజిల్‌తో ఆమె విడిపోయారంటూ కథనాలు కూడా వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో రీసెంట్‌గా నజ్రియా ఒక ఎమోషనల్ పోస్ట్‌ని తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'వ్యక్తిగత కారణాలవల్ల కొంతకాలంగా అందరికీ దూరంగా ఉంటున్నా. నా గురించి తెలుసుకోవడం కోసం ప్రయత్నించిన అందరికీ ధన్యవాదాలు. వాళ్ల ఫోన్లు కూడా నేను లిఫ్ట్ చేయలేదు. చాలామంది నిర్మాతలు నా డేట్స్ కోసం ట్రై చేశారు. నేను స్పందించలేదు. వారందరినీ క్షమించమని వేడుకుంటున్నా. ఇదినాకు కఠినమైన సమయం. నా 30వ పుట్టినరోజు, న్యూ ఇయర్ వేడుకలు, చివరకు నా సినిమా సక్సెస్‌మీట్స్‌కి కూడా దూరంగా ఉన్నా. దానికి బలమైన కారణమే ఉంది. త్వరలోనే కోలుకుని మీ ముందుకు వస్తా.' అని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు నజ్రియా. ఈ పోస్ట్ చివర్లో తన పేరును 'నజ్రియా నజీం ఫహాద్' అని రాయడంతో ఫహాద్‌తో తాను విడిపోతున్నదని వస్తున్న వార్తలన్నింటికీ చెక్ పడినట్టయ్యింది.

# 'ఓదెల-2' అంచనాలను నిజం చేసింది

'ఈ సినిమాపై మేము పెట్టుకున్న అంచనాలన్నీ నిజమయ్యాయి. నాగసాధువుగా తమన్నా ? పర్ఫార్మెన్స్ హైలైట్‌గా నిలుస్తుందని ముందే చెప్పాను. ఈ రోజు ఆడియన్స్ కూడా అదే మాట అంటున్నారు. శుక్రవారం నుంచి ఈ సినిమా సునామీ మొదలుకాబోతున్నది. శివశక్తిగా తమన్నా చేసే రచ్చ అప్పుడే ఆరంభమవుతుంది' అన్నారు అగ్ర దర్శకుడు సంపత్‌నంది. ఆయన క్రియేటర్‌గా వ్యవహరించగా తమన్నా ప్రధాన పాత్రలో నటించిన 'ఓదెల-2' గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. డి.మధు నిర్మించిన ఈ చిత్రానికి అశోక్‌తేజ దర్శకుడు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా సంపత్‌నంది మాట్లాడుతూ.. ట్లైమాక్స్‌లో వచ్చే ఎపిసోడ్స్ ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేస్తాయని, ఫ్యామిలీ అంతా కలిసి చూడాల్సిన సినిమా ఇదని అన్నారు. థియేటర్‌లో ప్రేక్షకులతో కలిసి ఈ సినిమా చూశానని, మహిళలకు ఈ సినిమా బాగా కనెక్ట్ అయ్యిందని, ఆధ్యాత్మికత మూర్తీభవించిన నాగసాధువుగా తమన్నా పాత్ర ప్రతి ఒక్కరిని మెస్మరైజ్ చేస్తున్నదని నిర్మాత డి.మధు ఆనందం వ్యక్తం చేశారు. తన కెరీర్‌లో ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమా అవుతుందని నటుడు వశిష్ట ఎన్ సింహా తెలిపారు.






# బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి

దీక్షిత్‌శెట్టి హీరోగా నటిస్తున్న చిత్రం 'బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి'. తెలుగు, కన్నడ భాషల్లో క్రైమ్ కామెడీ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు. అభిషేక్ ఎమ్ దర్శకుడు. బృందా ఆచార్య కథానాయికగా నటిస్తున్నది. హెచ్ కె ప్రకాష్ నిర్మాత. గురువారం ఈ సినిమాలోని 'హర ఓం..' అంటూ సాగే తొలి గీతాన్ని విడుదల చేశారు. జుదాన్ శ్యాండీ స్వరపరచిన ఈ పాటను మంగ్లీ ఆలపించారు. బతుకుపై ఆశను తెలియజేస్తూ ఆధ్యాత్మిక భావాలతో ఈ పాట సాగింది. 'ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించింది. వినూత్నమైన కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్న కామెడీ థ్రిల్లర్ ఇది. కథలోని మలుపులు ఆకట్టుకుంటాయి' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: జుధాన్ శ్యాండీ, రచన-దర్శకత్వం: అభిషేక్ ఎమ్.



# మధురమైన టీనేజ్ ప్రేమకథ



'12ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నా. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్‌గా వర్క్‌చేశా. చాలా సినిమాల్లో బ్యాక్‌గ్రౌండ్ ఆర్టిస్టుగా నటించా. ఇన్నాళ్లకు 'మధురం' చిత్రంతో హీరోగా మారా.' అంటున్నారు యువ నటుడు ఉదయ్‌రాజ్. ఆయన హీరోగా పరిచయమవుతున్న టీనేజ్ లవ్‌స్టోరీ 'మధురం'. 'ఎ మెమొరబుల్ లవ్' అనేది ఉపశీర్షిక. వైష్ణవిసింగ్ కథానాయిక. రాజేష్ చికిలే దర్శకుడు. ఎం బంగార్రాజు నిర్మాత. శుక్రవారం సినిమా విడుదలవుతోంది.ఈ సందర్భంగా ఉదయ్‌రాజ్ మీడియాతో ముచ్చటించారు. 'దర్శకుడు రాజేష్ చికిలేతో నాకెప్పట్నుంచో పరిచయం. ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎక్సయిట్ అయ్యా. 90ల్లో జరిగే కథ ఇది. 10వ తరగతి అమ్మాయి మధు, 9వ తరగతి అబ్బాయి రామ్‌ల మధ్య నడిచే ప్రేమకథ. ఇందులో చిన్నపిల్లాడిగా, స్కూల్ స్టూడెంట్‌గా, మిడిల్ ఏజ్ వ్యక్తిగా మూడు డిఫరెంట్ వేరియేషన్స్‌లో కనిపిస్తా. ఎంతో కష్టపడి ఈ పాత్ర చేశా. ఫుడ్ తినడం మానేసి కొన్ని రోజులు నీళ్లు మాత్రమే తాగేవాడ్ని. నేను చదువుకుంది జెడ్‌పీహెచ్ స్కూల్‌లోనే. అప్పటి రోజుల్ని గుర్తు చేసేలా దర్శకుడు ఈ సినిమా తెరకెక్కించారు.' అని తెలిపారు. కథానాయిక వైష్ణవిసింగ్ చక్కగా నటించిందని, నటుడిగా కొనసాగడం తనకు ముఖ్యమని, కేవలం హీరోగానే కాకుండా, ఎలాంటి పాత్రనైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానని, తామంతా కొత్తవాళ్లమైనా ధైర్యం చేసి బంగార్రాజు చిత్రాన్ని నిర్మించారని, వి.వి.వినాయక్, విశ్వక్‌సేన్ లాంటి సినీ ప్రముఖులు ప్రమోషన్ విషయంలో సహకరించారని ఉదయ్‌రాజ్ తెలిపారు.

On behalf of Circulated and owned by Vutukuru Venkateswara Sarma, Door No.28/853, Kisan Nagar, Navalak Gardens Post, Dist- Nellore (AP). Printed at Sri Sindhuja Printers, Screens & Graphiscs, Door No.28/853, Kisan Nagar, Navalak Gardens Post, Dist- Nellore (AP). Editor : Vutukuru Venkateswara Sarma, Mob: 9491021199, RNI: APTEL/2012/48884, Email: editorsharpnews@gmail.com